చదవండి.. చదివించండి..
నేటి శుభోదయ
ప్రతిక్షణం.. ప్రజల కోసం...
నిజమైన వార్తలు... నమ్మకమైన పత్రిక
నిష్పక్ష వార్తలు | నిజాయితీ జర్నలిజం | ప్రజల గొంతుక
వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి
మా వెబ్‌సైట్ www.netishubhodaya.com | వాట్సాప్ 96965 71571
మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!

RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

GK MEDIA Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
• SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది •

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 174 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శుక్రవారం 14 - ఆగష్టు - 2026 | వెల రూ. 5 /-



## పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం..!

- ఆరు చరణాల జాతీయ గేయం ఆలాపన
- ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సహా సభ్యుల హాజరు
- 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ వచ్చిన కొద్ది రోజులకే ఘటన
- రాజ్యసభ కూడా 'వందేమాతరం'తోనే ముగింపు
- చివరి రోజు సైతం విపక్షాల నిరసనలు

▸▸ 2

## ఆ స్థలాలు ఎక్కడికీ పోవు

# హామీ ఇస్తున్నా

**- సీఎం రేవంత్ రెడ్డి**

- నిషేధిత జాబితాలోని (22ఏ) భూములకు బై-నంబర్లు ఇస్తామని సీఎం హామీ
- కూకట్‌పల్లి కేపీహెచ్‌బీలో ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన
- పేదలకు వారు నివసించే ప్రాంతంలోనే ఇళ్లు నిర్మించి ఇస్తామని వెల్లడి
- ఇందిరమ్మ ఇళ్లకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు రద్దు చేయాలని మంత్రులకు ఆదేశం
- రెండేళ్లలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్న సీఎం రేవంత్ రెడ్డి




**నేటి శుభోదయ, హైదరాబాద్ :** రాష్ట్రంలో నిషేధిత జాబితాలో (22ఏ) చేర్చిన భూముల విషయంలో హక్కుదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. కోర్టు కేసుల కారణంగా మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చిన సందర్భాల్లో, వివాదంలో లేని భూములకు బై-నంబర్లు కేటాయించి సమస్యను పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో కోర్ అర్బన్ (CURE) ప్రాంత పరిధిలో నిర్మించనున్న 'ఇందిరమ్మ ఇండ్లు (టవర్స్)' నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 22ఏ భూముల సమస్యపై కీలక హామీ ఇచ్చారు. "ఏదైనా కారణంగా మీ భూమి 22ఏ జాబితాలోకి చేరితే, కొనుగోలు చేసిన హక్కుదారుల స్థలాలు ఎక్కడికీ పోవు. నేను హామీ ఇస్తున్నా. కోర్టు కేసుల్లో ఉన్న కొంత భూమి కోసం మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో పెట్టారు. ఆ వివాదాస్పద భూమిని పక్కనపెట్టి, మిగతా వాటికి బై-నంబర్లు ఇచ్చి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పిస్తాం" అని స్పష్టం చేశారు.కూకట్‌పల్లిలో 11 ఎకరాల అత్యంత విలువైన స్థలంలో పేదల కోసం ఇందిరమ్మ టవర్స్ నిర్మించడం గొప్ప సంకల్పమని సీఎం అన్నారు. నగరంలో నిరుపేదలు ఎక్కడ నివసిస్తుంటే అక్కడే వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ ఇళ్ల నిర్మాణానికి అయ్యే వ్యయంలో లబ్ధిదారులు ఐదారు లక్షలు భరిస్తే, నిర్మాణ ......

▸▸ 2

## కశ్మీర్‌లో గాజా తరహా సొరంగ యుద్ధం..

## - పాక్ కొత్త కుట్ర ఇదేనా?



- హమాస్-లష్కర్-జైష్ సంబంధాలపై భారత భద్రతా వరాల హెచ్చరిక
- పీవోకేలో సొరంగ యుద్ధానికి ఉగ్రవాదుల సన్నద్ధతపై ఆందోళన
- హమాస్ నుంచి గెరిల్లా యుద్ధ నైపుణ్యాలు పొందే అవకాశం

▸▸ 2

## రాష్ట్రం ప్రమాదంలో పడుతుంది

**- ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు**

- ఉచిత పథకాలతో రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందన్న హైకోర్టు
- ప్రజలు వర్క్ కల్చర్ మర్చిపోతున్నారని ఆందోళన
- ఐఫోన్ పట్టుకున్న వాళ్లు కూడా ఉచితాల కోసం ఎదురు చూస్తున్నారని మండిపాటు




**నేటి శుభోదయ, హైదరాబాద్ :** రాష్ట్రంలో ఉచిత పథకాల అమలు, వాటి ఆర్థిక భారంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ ధర్మాసనం... చట్టబద్ధమైన ప్రక్రియ, అసెంబ్లీ తీర్మానం లేకుండా కేవలం జీవోల ఆధారంగానే ప్రజాధనాన్ని వెచ్చించే పథకాలను ...

▸▸ 2

కేసీఆర్ బంధువు జోగినపల్లి శ్రీనివాస్ మృతి..

## నివాళి అర్పించిన ఎర్రబెల్లి



- ▸▸ యశోద ఆసుపత్రిలో కన్నుమూసిన శ్రీనివాస్ రావు
- ▸▸ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్న ఎర్రబెల్లి
- ▸▸ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బావమరిది, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు సమీప బంధువైన జోగినపల్లి శ్రీనివాస్ రావు అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అస్వస్థతతో బాధపడుతున్న ఆయన సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. శ్రీనివాస్ రావు మరణవార్త తెలిసిన వెంటనే ఎర్రబెల్లి దయాకర్ రావు హుటాహుటిన యశోద ఆస్పత్రికి చేరుకున్నారు. అక్కడ శ్రీనివాస్ రావు పార్థివదేహానికి పూలమాల వేసి అశ్రునయనాలతో నివాళులర్పించారు. అనంతరం తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.

## నకిలీలకు చెక్.. 9 సెక్యూరిటీ ఫీచర్లతో తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డులు!

- ఆగస్టు 15 నుంచి తెలంగాణలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- నకిలీలను అరికట్టేందుకు 9 రకాల భద్రతా ఫీచర్ల జోడింపు
- సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అధికారిక ప్రారంభం
- క్యూఆర్ కోడ్, హోలోగ్రామ్, యూవీ లోగో వంటి అత్యాధునిక ఫీచర్లు

▸▸ 2




## 'సర్' పేరుతో కాల్స్, ఎస్సెమ్మెస్‌లు..

**- ఓటర్లకు తెలంగాణ సీఈవో హెచ్చరిక**

- ఓటరు జాబితా సవరణ పేరుతో జరిగే మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్న సీఈఓ
- ఫారం తిరస్కరణకు గురైందంటూ రూ.5 కట్టాలని మోసపూరిత సందేశాలు
- బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు చెప్పొద్దని అధికారుల సూచన
- ఎన్నికల సంఘం ఇలాంటి కాల్స్ చేయదని, డబ్బులు అడగదని స్పష్టీకరణ
- అనుమానిత సందేశాలపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి

▸▸ 2




### గతంలో కోర్టుకెళ్లిన మీరే.. ఇప్పుడు అవే భూములను ఎలా వేలం వేస్తారు?

**: సీఎంను ప్రశ్నించిన హరీశ్ రావు**



- రాయదుర్గం భూముల వేలం తక్షణమే ఆపాలని సీఎంకు హరీశ్ రావు లేఖ
- అవి వారసత్వ, వివాదాస్పద భూములని లేఖలో స్పష్టీకరణ
- గతంలో ఇదే భూముల కోసం కోర్టుకెక్కిన రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్
- యాజమాన్య హక్కులు తేలకుండా వేలం వేయడంపై తీవ్ర అభ్యంతరం

2

## శ్రీరామకుంట వైకుంఠధామాన్ని ఆహ్లాదకరమైన పార్కు తరహాలో తీర్చిదిద్దుతున్నాం : హరీశ్ రావు

- సిద్దిపేట శ్రీరామకుంట వైకుంఠధామం పనులను పర్యవేక్షించిన హరీశ్
- పనులు జరగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన మాజీ మంత్రి
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం

**నేటి శుభోదయ, సిద్ధిపేట :** సిద్ధిపేట శ్రీరామకుంట వైకుంఠధామాన్ని సరికొత్త రీతిలో ఒక ఆహ్లాదకరమైన పార్కు తరహాలో తీర్చిదిద్దుతున్నామని మాజీ మంత్రి, స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. సిద్దిపేట పట్టణ పరిధిలోని శ్రీరామకుంట శ్మశానవాటికలో సాగుతున్న సుందరీకరణ పనులను ఆయన ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన... మిగిలిన పెండింగ్ పనులను వేగవంతం చేయాలని .....

▸▸ 2



## హామీ ఇస్తున్నా ఆ స్థలాలు ఎక్కడికీ పోవు..
### - సీఎం రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..** నాణ్యతను పర్యవేక్షించే హక్కు కూడా వారికి ఉంటుందన్నారు. పేదలపై భారం తగ్గించేందుకు ఈ ఇళ్లకు రిజిస్ట్రేషన్ ఛార్జీలను కూడా రద్దు చేయాలని వేదికపైనే మంత్రులకు సూచించారు. మొదటి విడతలో కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, ఎల్బీనగర్ వంటి వలస కార్మికులు అధికంగా ఉండే ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, గత ప్రభుత్వంలోని ఏ పథకాన్నీ ఆపలేదని, అదనంగా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వంటి పథకాలతో పేదలకు అండగా నిలుస్తున్నామన్నారు. రెండేళ్లలోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని గుర్తు చేశారు. కూకట్‌పల్లి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లు, ఫ్లైఓవర్లు, చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచించారు. విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపించడానికి తాను రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని, ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు.

## నకిలీలకు చెక్.. 9 సెక్యూరిటీ ఫీచర్లతో తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డులు!

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణలో రేషన్ కార్డుల దుర్వినియోగాన్ని అరికట్టడంతో పాటు నకిలీ కార్డులకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అత్యాధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేసేందుకు సిద్ధమైంది. మొత్తం తొమ్మిది రకాల సెక్యూరిటీ ఫీచర్లతో రూపొందించిన ఈ కార్డుల పంపిణీని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ప్రారంభించనున్నారు. సంగారెడ్డి వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించి, సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యంగా పౌరసరఫరాల శాఖ ఈ నూతన కార్డులను అందుబాటులోకి తీసుకువస్తోంది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, ఈ కార్డులలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ అధికారిక సంతకం, తెలంగాణ ప్రభుత్వ అధికారిక హోలోగ్రామ్‌తో పాటు, స్పర్శతో గుర్తించేలా "గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ" అనే అక్షరాలు ఉంటాయి. సాధారణ ముద్రణతో నకిలీ చేయడానికి వీలులేని మైక్రోటెక్స్ట్, ప్రత్యేక కోణంలో చూసినప్పుడు మాత్రమే కనిపించే 'GoTG', 'Original' వంటి పదాలను కూడా ఇందులో పొందుపరిచారు. వీటితో పాటు, కాంతికి ఎదురుగా ఉంచినప్పుడు కనిపించే వాటర్‌మార్క్ లోగో, అతినీలలోహిత కాంతిలో మెరిసే ఇన్విజిబుల్ లోగో, కార్డు వివరాలను ధ్రువీకరించే ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, గిలోష్ ప్యాటర్న్ వంటి అత్యాధునిక సాంకేతికతను జోడించారు.

## 'సర్' పేరుతో కాల్స్, ఎస్సెమ్మెస్‌లు.. ఓటర్లకు తెలంగాణ సీఈవో హెచ్చరిక

**మొదటిపేజీ తరువాయి..** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి గురువారం హెచ్చరించారు. నగదుతో పాటు సున్నితమైన బ్యాంకింగ్ వివరాలను దొంగిలించేందుకు కొందరు మోసపూరిత ఫోన్ కాల్స్, సందేశాలు పంపుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ నేరగాళ్లు అనుసరిస్తున్న మోసపూరిత విధానాల గురించి సీఈఓ కార్యాలయం సవివరంగా వెల్లడించింది. "ఓటరు గుర్తింపు కార్డులోని వివరాలు, 'సర్' ఫారంలోని వివరాలతో సరిపోలడం లేదని, అందుకే మీ దరఖాస్తు తిరస్కరణకు గురైందంటూ ఓటర్లకు సందేశాలు పంపుతున్నారు. సవరణ కోసం ఒక నంబర్‌కు కాల్ చేయాలని లేదా వాట్సాప్ లింక్‌పై క్లిక్ చేయాలని వారు సూచిస్తున్నారు. ఆ తర్వాత, నామమాత్రంగా రూ.5 చెల్లించాలని కోరుతూ, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్/డెబిట్ కార్డుల లాగిన్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, సీవీవీ నంబర్లు, ఏటీఎం పిన్‌ల వంటి అత్యంత రహస్య సమాచారాన్ని కాజేసే ప్రయత్నం చేస్తున్నారు" అని సీఈవో వివరించారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కానీ, తెలంగాణ సీఈఓ కార్యాలయం కానీ ఓటర్లకు ఇటువంటి సందేశాలు పంపదని, ఫోన్ కాల్స్ చేయదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

## 'సర్' పేరుతో కాల్స్, ఎస్సెమ్మెస్‌లు.. ఓటర్లకు తెలంగాణ సీఈవో హెచ్చరిక



**మొదటిపేజీ తరువాయి..** అధికారులకు దిశానిర్దేశం చేశారు. శ్మశానవాటిక ప్రాంగణంలో పచ్చదనం పెంచేలా మరిన్ని మొక్కలు నాటాలని హరీశ్ సూచించారు. ప్రజల రాకపోకలకు వీలుగా సీసీ రోడ్లు, భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో దహన సంస్కారాల కోసం వచ్చే ప్రజలు వెలుతురు లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా... వెంటనే సరైన లైటింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. వీటితో పాటు టాయిలెట్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టి శుభ్రత ఉండేలా చూడాలన్నారు. పర్యావరణహిత పద్ధతిలో బయోగ్యాస్ ద్వారా దహన సంస్కారాలు నిర్వహించేలా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.

## పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

**మొదటిపేజీ తరువాయి..** పార్లమెంట్ చరిత్రలో గురువారం అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. వర్షాకాల సమావేశాల చివరి రోజు లోక్‌సభ కార్యకలాపాలు తొలిసారి 'వందేమాతరం'తో ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా సభ్యులంతా సభలో ఉండగా ఆరు చరణాల జాతీయ గీతాన్ని ఆలపించారు. 'వందేమాతరం' ఆలాపన పూర్తయ్యాక లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. రాజ్యసభ కూడా జాతీయ గేయంతోనే సమావేశాలను ముగించింది. దీంతో పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం నమోదైంది. 'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ కల్పించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, పాడకుండా నిరోధించడం నేరంగా పరిగణించేలా కొత్త చట్టం తీసుకొచ్చారు. కేంద్ర హోంశాఖ జనవరి 28న 'వందేమాతరం' ఆలాపనపై మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాక ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లో ఆరు చరణాలు ఆలపించాలని అందులో సూచించింది. అయితే వర్షాకాల సమావేశాలు మాత్రం తీవ్ర రాజకీయ వేడితో సాగాయి. జులై 20న సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పలు అంశాలపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగాయి. సభా కార్యక్రమాలు పలుసార్లు స్తంభించాయి. చివరి రోజు కూడా విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం వద్ద బీజేపీ, విపక్షాలు వేర్వేరుగా నిరసనలు చేపట్టాయి. ఈ గందరగోళం మధ్యే 'వందేమాతరం'తో సభ ప్రారంభం కావడం ఈ సమావేశాల చివరి రోజుకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

## కశ్మీర్‌లో గాజా తరహా సొరంగ యుద్ధం.. పాక్ కొత్త కుట్ర ఇదేనా?

**మొదటిపేజీ తరువాయి..**
కశ్మీర్‌లో గాజా తరహా సొరంగ యుద్ధానికి ఉగ్రవాద సంస్థలను పాక్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. హమాస్ నుంచి లష్కరే తోయిబా (ఎల్ఈటీ), జైషే మహ్మద్ (జేఈఎం)కు యుద్ధ నైపుణ్యాలు అందేలా పాకిస్థాన్ సైన్యం, ఐఎస్ఐ వ్యూహం పన్నుతున్నాయనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. గత కొంతకాలంగా హమాస్, పాక్ ఉగ్ర సంస్థల మధ్య పెరుగుతున్న సంబంధాలపై భారత భద్రతా సంస్థలు హెచ్చరిస్తున్నాయి. కిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో సొరంగాల ఆధారంగా గెరిల్లా యుద్ధం సాగించేలా లష్కర్, జైష్‌ను సిద్ధం చేయడం ఈ వ్యూహంలో భాగమని భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఇజ్రాయెల్‌పై హమాస్ పోరులో ఉపయోగిస్తున్న సొరంగ యుద్ధ పద్ధతులను పాక్ ఉగ్ర సంస్థలకు అందించాలన్నది లక్ష్యంగా కనిపిస్తోందని అధికారులు అంటున్నారు. ఉదయ్‌పూర్‌కు చెందిన ఉసానాస్ ఫౌండేషన్ తాజాగా విడుదల చేసిన 'హమాస్–పాకిస్థాన్ నెక్సస్: ఏ థ్రెట్ టు ఇండియా అండ్ ఇజ్రాయెల్' నివేదికలోనూ ఇదే అంశాన్ని ప్రస్తావించింది. పీవోకేలో భారీ సొరంగ వ్యవస్థలు ఏర్పాటైతే భారత సైన్యానికి కొత్త సవాలు ఎదురవుతుందని పేర్కొంది. గాజాలో ఇజ్రాయెల్ ఎదుర్కొంటున్న గెరిల్లా తరహా పోరును కశ్మీర్‌లోనూ ఉగ్రవాదులు అనుసరించే అవకాశం ఉందని తెలిపింది. హమాస్ అనుభవం సొరంగ యుద్ధానికే పరిమితం కాదని నివేదిక పేర్కొంది. డ్రోన్లు, గ్లైడర్ల వినియోగంలోనూ ఆ సంస్థ అనుభవాన్ని పాక్ ఉగ్రవాదులు ఉపయోగించుకునే అవకాశం ఉందని అంచనా వేసింది. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిలో వీటిని ఉపయోగించిన విషయాన్ని గుర్తుచేసింది. ఈ వ్యూహం పాకిస్థాన్ సైన్యానికి మరో ప్రయోజనం కలిగించవచ్చని భారత అధికారులు చెబుతున్నారు. ఉగ్ర సంస్థలు ముందుండి పోరాడితే పాక్ సైన్యం వెనుక నుంచి మద్దతు ఇవ్వొచ్చని అంటున్నారు. దీంతో భారత్‌తో నేరుగా యుద్ధం చేస్తున్నట్లు ఆరోపణలు రాకుండా తప్పించుకునే అవకాశం పాక్‌కు ఉంటుందని ఓ ఐబీ అధికారి పేర్కొన్నారు.

## రాష్ట్రం ప్రమాదంలో పడుతుంది
### - ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి..**
ఎలా కొనసాగిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నాలుగు వారాలు గడిచినా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఈ పథకాల అమలుపై తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు మధ్యంతర 'స్టే' విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర బడ్జెట్ అంచనాలు, రాబడిని విశ్లేషిస్తూ ఆదాయంలో మెజారిటీ భాగం జీతాలు, అప్పులు, సంక్షేమ పథకాలకే సరిపోతే అభివృద్ధికి కేవలం కొన్ని వేల కోట్లు మాత్రమే మిగులుతున్నాయని న్యాయస్థానం గుర్తు చేసింది. అర్హులైన పేదలకు సహాయం చేయడం సమంజసమే అయినా, శ్రీమంతులకు కూడా ఉచితాలు అందజేస్తుండటం ఆర్థిక వ్యవస్థను డేంజర్ జోన్‌లోకి నెడుతోందని వ్యాఖ్యానించింది. పల్సర్ బైక్, ఐఫోన్ పట్టుకుని ఉచిత బియ్యం తీసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయని.. ఫలితంగా ఇక్కడి ప్రజలు పని కల్చర్ మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేసింది. వ్యవసాయ పనులకు కూలీలు దొరక్క ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తెచ్చుకోవాల్సి వస్తోందని, ఇలాగే ఉంటే భవిష్యత్తులో 'ఒకప్పుడు మనుషులు పని చేసేవారట' అని మ్యూజియంలో ప్రదర్శనగా పెట్టాల్సి వస్తుందని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. రాజకీయాల కోసం ఒక్క తెల్ల రేషన్ కార్డును కూడా తొలగించే ధైర్యం చేయడం లేదని, ఐఫోన్లు, ఐప్యాడ్లు పట్టుకున్న వారూ ఉచితాల కోసం చూస్తున్నారని తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎంతటి కుబేరుడైనా డబ్బులన్నీ అయిపోయి చివరికి పనికి ఆహార పథకం కూలీగా మారక తప్పదని, రేపటి తరం భవిష్యత్తు అత్యంత ప్రమాదంలో పడుతుందని హెచ్చరిస్తూ విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## గతంలో కోర్టుకెళ్లిన మీరే.. ఇప్పుడు అవే భూములను ఎలా వేలం వేస్తారు?
### - సీఎంను ప్రశ్నించిన హరీశ్ రావు

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని అత్యంత విలువైన రాయదుర్గంలో 10.63 ఎకరాల వారసత్వ భూమి వేలాన్ని తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నేడు ఓ లేఖ రాశారు. ఆగస్టు 17, 21 తేదీల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) నిర్వహించ తలపెట్టిన వేలాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో ప్రభుత్వ భూములను పూర్వీకులు అందించిన జాతీయ సంపదగా అభివర్ణిస్తూ ఉద్వేగ భరిత ప్రసంగాలు చేసిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాక అవే భూములను అమ్మకానికి పెట్టారంటూ హరీశ్ రావు వ్యాఖ్యానించారు. గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ పరిసరాలు, రాయదుర్గం వంటి ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను అమ్మేయడానికి కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ భూముల నుంచి రాయదుర్గంలోని వారసత్వ రాతి ప్రదేశాల వరకు తెలంగాణ విలువైన ప్రజా ఆస్తులకు ప్రమాదం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. "వేలం వేయాలని ప్రతిపాదించిన రాయదుర్గం పాన్‌మక్తా గ్రామంలోని సర్వే నంబర్ 83ని





ఇప్పటికే హెరిటేజ్ సైట్‌గా ప్రకటించారు. దీని యాజమాన్య హక్కులపై ఎస్బీఐ, వక్ఫ్ బోర్డు మధ్య న్యాయవివాదాలు కొనసాగుతున్నాయి. ఇలాంటి కేసులు పరిష్కారం కానప్పుడు థర్డ్ పార్టీ ప్రయోజనాలు కల్పించవద్దని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసింది" అని హరీశ్ రావు తన లేఖలో గుర్తుచేశారు. ఇదే భూముల పరిరక్షణ కోసం 2020లో రేవంత్ రెడ్డి కోర్టులను ఆశ్రయించారని చెప్పారు. "అప్పుడు కోర్టుకెక్కిన మీరే, ఇప్పుడు సీఎం అయ్యాక వివాదాస్పద ఆస్తిపై థర్డ్ పార్టీ హక్కులు ఎలా కల్పిస్తారు?" అని ప్రశ్నించారు. ఇదే సర్వే నంబర్‌లో గతంలో 6.2 ఎకరాలను ఎకరాకు రూ. 237 కోట్ల చొప్పున వేలం వేయగా, ఆ భూమిపై ఎస్బీఐ యాజమాన్య హక్కులను ప్రకటించిందని, ఈ అంశం ప్రస్తుతం తెలంగాణ హైకోర్టులో విచారణలో ఉందని హరీశ్ రావు తెలిపారు. ఈ కేసు తేలకుండానే, అదే సర్వే నంబర్‌లోని మరో 10.63 ఎకరాలను వేలం వేయడం పరిపాలనా విచక్షణను, ప్రభుత్వ నిబద్ధతను ప్రశ్నిస్తోందని విమర్శించారు. భూమి యాజమాన్య హక్కులు చట్టబద్ధంగా తేలే వరకు ఎలాంటి వేలం, బదిలీ, రిజిస్ట్రేషన్ లేదా అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టవద్దని ఆయన డిమాండ్ చేశారు. వారసత్వ ఆస్తికి సంబంధించిన రికార్డుల గల్లంతుపై విచారణ జరిపించాలనీ, వక్ఫ్ రికార్డుల మాయంపై స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. భవిష్యత్ తరాల కోసం ఈ విలువైన భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలలో అంతర్మథనం?

- కాంగ్రెస్ లోఅలజడి?
- అభివృద్ధి నినాదంతో హస్తం గూటికి?
- కాంగ్రెస్ కేడర్ తో కొరవడిన సమన్వయం?
- మా ఫోన్లు కూడా సీఎం, మంత్రులు ఎత్తని దుస్థితి - పోచారం?
- అభివృద్ధి పనులకు నిధులు దక్కక బీఆర్ఎస్ వైపు చూపు?
- కేసీఆర్ హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి?



**పొలిటికల్ బ్యూరో, నేటి శుభోదయ :**
బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో అసంతృప్తి పెరుగుతున్నట్లు ప్రచారం సాగుతోంది.నిధులు పనులు అపాయింట్‌మెంట్లపై పోచారం వ్యాఖ్యలు కలకలం రేపాయి.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లోకి మారిన 10మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల రాజకీయ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఎన్నో ఆశలు అంచనాలతో ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు అధికార పార్టీలో ఇముడలేక ప్రభుత్వం నుంచి ఆశించిన నిధుల మంజూరీకాక, పనులు చేసుకోలేక ఫిరాయింపు ఎమ్మెల్యేల ముద్రతో రెంటికి చెడ్డ రేవడిగా మారిపోయామన్న అంతర్మథనానికి గురవుతున్నారు. ఇందుకు తాజాగా బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కామారెడ్డి జిల్లా బీర్కూరు ఆత్మీయ సమావేశంలో చేసిన తీవ్ర వ్యాఖ్యలు కాంగ్రెస్ అంతర్గత కలహాలను ఫిరాయింపు ఎమ్మెల్యేల అసమ్మతిని బహిర్గతం చేశాయి. తమ నియోజకవర్గాల అభివృద్ధి పనులకు నిధులు రాకపోవడం, కనీసం ముఖ్యమంత్రి, మంత్రుల అపాయింట్‌మెంట్‌లు కూడా సకాలంలో లభించకపోవడం తో ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంతా తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నట్లుగా ప్రచారం సాగుతుంది.

**అభివృద్ధి నినాదంతో హస్తం గూటికి?**
బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన 10మంది ఎమ్మెల్యేలలో దానం నాగేందర్ (ఖైరతాబాద్), ప్రకాష్ గౌడ్ (రాజేంద్రనగర్), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి), కాలే యాదయ్య (చేవెళ్ల), సంజయ్ కుమార్ (జగిత్యాల), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకట్రావ్ (భద్రాచలం), బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి (గద్వాల) ఉన్నారు. వీరిలో దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే కాంగ్రెస్ పార్టీ తరఫున బీ-ఫాం తీసుకుని లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంతా తమ నియోజవకర్గాల అభివృద్ధి నినాదంతో కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తామని చెప్పుకున్నారు. అయితే వారు జనంలో ఇటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా, అటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగానూ చెప్పుకోలేకపోతున్నారు. దీనికి తోడు పార్టీ మారిన సందర్భంగా సీఎం రేవంత్ నుంచి అందిన హామీలు అమలు కాకపోవడం వారిని అసహనానికి గురి చేస్తుంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలను కాంగ్రెస్ సాంకేతికంగా, చట్టబద్ధంగా , అధికారికంగా తమ పార్టీలో విలీనం చేసుకోలేకపోవడం ఇటు అనర్హత పిటిషన్ల రచ్చతో వారంతా రాజకీయ త్రిశంకు స్వర్గం దుస్థితిని ఎదుర్కోనడం వారిని మరింత ఇరకాటంలో పడేసింది.

**మా ఫోన్లుకూడా సీఎం మంత్రులు ఎత్తని దుస్థితి - పోచారం?**
పార్టీ మార్పుపై అంశంపై తాజాగా పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ నేను మంత్రి పదవి కోసమో, సొంత పనుల కోసమో పార్టీ మారలేదని, కేవలం బాన్సువాడ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ తో కలిసి పనిచేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చారు. నియోజకవర్గంలోని పెండింగ్ పనులను ఆరు నెలల్లో పూర్తి చేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి హామీలు అమలు కావడం లేదు అని ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చివరికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి కూడా నా ఫోన్లు ఎత్తడం లేదని పోచారం వాపోయారు. బిల్లులు రాకపోవడంతో నియోజకవర్గంలోని పనులను కాంట్రాక్టర్లు సగంలోనే నిలిపేశారని తెలిపారు.

**కేసీఆర్ హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి?**
నియోజకవర్గంలో కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, అన్నం పెట్టిన వారిని మరిచిపోలేమని, కేసీఆర్ ను మోసం చేసి పార్టీ మారడం తనకు ఇష్టం లేదని, కాని నియోజకవర్గంలో కొంత మంది వ్యవహారశైలి నచ్చక పోవడం, మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ తో కలవాల్సి వచ్చిందని తెలిపారు. అయినా తాను కాంగ్రెస్ కండువా కప్పుకోలేదని, మూడురంగుల జాతీయ జెండాను కప్పుకున్నానని అన్నారు. పోచారం చేసిన ఆరోపణలు ప్రభుత్వంలో ఫిరాయింపుదారులకు దక్కుతున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తున్నాయి.

**కాంగ్రెస్ కేడర్ తో కొరవడిన సమన్వయం?**
బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలకు వారి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ స్థానిక నాయకత్వం నుంచి సహాయ నిరాకరణ, సమన్వయం లోపం ఎదురవుతుండటంతో ఎవరి దారి వారిదే అన్నట్లుగా పార్టీలో రెండు గ్రూపులు కొనసాగుతున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో తమను కాదని ఫిరాయింపు ఎమ్మెల్యేలకు, వారి వర్గీయులకు ప్రాధాన్యతనివ్వడం కూడా కాంగ్రెస్ కేడర్ లో చిచ్చు రేపుతుంది. ఖైరతాబాద్‌లో దానం నాగేందర్ కు, పటాన్ చెరులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చేవేళ్లలో ఎమ్మెల్యే కాలే యాదయ్య, గద్వాలలో బండ్ల మోహన్ రెడ్డికి, స్థానిక కాంగ్రెస్ నాయకత్వంతో రోజు ప్రోటోకాల్ రగడ కొనసాగుతుంది. ఇటీవల మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటులో ఫిరాయింపు ఎమ్మెల్యేలకు, పాత కాంగ్రెస్ నాయకులకు మధ్య ఆధిపత్య పోరు తీవ్ర స్థాయిలో సాగింది.

**అభివృద్ధి పనులకు నిధులు దక్కక బీఆర్ఎస్ వైపు చూపు?**
ప్రభుత్వం వచ్చి రెండున్నరేళ్లు దాటినా తమ నియోజకవర్గాలలో అభివృద్ధి పనులకు నిధులు దక్కకపోవడం, సీఎం సహా మంత్రుల నుంచి ఆశించిన స్పందన లభించకపోతుండటంతో విసుగుచెందిన పలువురు ఫిరాయింపు ఎమ్మెల్యేలు.. ఇప్పుడు తిరిగి సొంతగూటికి వెళ్లేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారన్న వార్తలు రాష్ట్ర రాజకీయాన్ని తీవ్రంగా వేడెక్కిస్తున్నాయి. కేవలం నంబర్ గేమ్ కోసం చేర్చుకుని..పార్టీలో తగిన గుర్తింపునివ్వకపోతుండటం, నిధుల కేటాయింపుల్లో ప్రాధాన్యత ఇవ్వకపోవడం వారిని అంతర్మథనంలో పడేసింది.

ఎన్నికల్లో తమ నియోజకవర్గాలలో వ్యక్తిగతంగా ఇచ్చిన హామీల అమలు చేయలేక, పార్టీ మారిన సందర్భంగా ఆశించిన నిధుల మంజూరీ చేసుకోలేక ఫిరాయింపు ఎమ్మెల్యేలు ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొవాల్సి వస్తుంది. దీంతో పలువురు ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఘర్ వాపసీ ఆలోచన చేస్తున్నట్లుగా ప్రచారం జోరందుకుంది. ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లతో సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం సైతం వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిరాయింపు ఎమ్మెల్యేలను బుజ్జగించి వారి కోరికలు తీర్చి కాంగ్రెస్ నుంచి చేజారకుండా చూస్తారా? లేదా ? అన్నది మునుముందు తేలనుంది.

# సీతారామ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలి



- నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మంత్రి తుమ్మల భేటీ
- సీతారామ ప్రాజెక్టు పనులపై సుదీర్ఘ చర్చ
- మూడో నుంచి నాలుగో పంప్ హౌస్ మధ్యలో 532 ఎకరాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి
- జూలూరుపాడు టన్నెల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- సాగర్ ఆయకట్టు పంటలకు మరోసారి నీటిని విడుదల చేయాలి

**ఖమ్మం, హైదరాబాద్, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
సీతారామ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం భేటీ అయ్యారు. సీతారామ ప్రాజెక్టుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి అవసరాలు, ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరువురు మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులకు త్వరితగతిన సాగునీరు అందేలా పెండింగ్ పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల కోరారు.

**- రూ.45 కోట్లతో 532 ఎకరాల భూసేకరణను త్వరగా పూర్తి చేయాలి**
మూడో పంప్‌హౌస్ నుంచి నాలుగో పంప్‌హౌస్ వరకు నీటిని తరలించేందుకు అవసరమైన 532 ఎకరాల భూసేకరణ ప్రక్రియను రూ.45 కోట్లతో చేపట్టినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. దమ్మపేట, అశ్వారావుపేట, ములకలపల్లి మండలాల పరిధిలో ఈ భూసేకరణ పూర్తయితే ఆయా ప్రాంతాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే సుమారు 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు.

**- సంబంధిత పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలి : మంత్రి తుమ్మల**
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతుల భూములన్ని సస్యశ్యామలం చేయాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆయకట్టు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భూ సేకరణ, పైప్ లైన్ నిర్మాణం పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ములకలపల్లి మండలం కమలాపురంలోని మూడో పంప్‌హౌస్ నుంచి దమ్మపేట మండలం లోని నాలుగో పంప్‌హౌస్ వరకు కాలువ ద్వారా నీటిని తరలించే ప్రతిపాదనలు ఉన్నాయని మంత్రి తెలిపారు. అయితే నాలుగో పంప్‌హౌస్ నుంచి దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లోని చెరువులకు గోదావరి జలాలను కాలువల ద్వారా అందించే ప్రతిపాదనలకు బదులుగా పైప్‌లైన్ ద్వారా నీటిని అందించేలా ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు.పైప్‌లైన్ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి, నిధులు విడుదల చేసి పనులను చేపడితే భూసేకరణ వ్యయం తగ్గడంతో పాటు రైతులు తమ భూములను కోల్పోవాల్సిన అవసరం ఉండదని మంత్రి తుమ్మల వివరించారు.

**- జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం చేయండి**
జూలూరుపాడు టన్నెల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి పాలేరు జలాశయానికి నీటిని అందించాలని మంత్రి తుమ్మల కోరారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని వైరా, లంకసాగర్ ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇటీవల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కొనసాగితే ఆయకట్టు పరిధిలోని పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, రైతుల పంటలను రక్షించేందుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా మరోసారి సాగునీటిని విడుదల చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

మంత్రి తుమ్మల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెండు మూడు రోజుల్లో సాగర్ ఆయకట్టు పంటలకు నీరందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, పైప్‌లైన్, టన్నెల్ తదితర పనులను వేగవంతం చేసి, రైతులకు వీలైనంత త్వరగా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు.

# నాణ్యమైన మిరప నారును పెంచాలి

## - మిరప నర్సరీల్లో జిల్లా ఉద్యాన అధికారి ఆకస్మిక తనిఖీలు

**ఖమ్మం, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
ఖమ్మం జిల్లాలోని మిరప నర్సరీల యజమానులు ప్రభుత్వం ఆమోదించిన కంపెనీలకు చెందిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే వినియోగించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నారును పెంచి రైతులకు నాణ్యమైన మొక్కలను సరఫరా చేయాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి ఎం.వి. మధుసూదన్ సూచించారు. చింతకాని, బోనకల్ మండలాల్లోని మిరప నర్సరీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాణ్యత, విత్తనాల వివరాలు, నర్సరీ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. నర్సరీ రిజిస్టర్లు (5 రిజిస్టర్లు) పూర్తి వివరాలతో మెయింటెన్ చేయాలి. రైతుకు సంబంధించిన విత్తనాలు, విత్తిన వాటికి సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి. రైతులకు నారు విక్రయించే సమయంలో తప్పనిసరిగా రసీదులు అందజేయాలని నర్సరీ యజమానులకు సూచించారు. నర్సరీల నమోదు, నిర్వహణ, నాణ్యత నియంత్రణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై నర్సరీ యజమానులకు అవగాహన కల్పించారు. అనంతరం బొప్పాయి, బంతి, ఆయిల్ పామ్ తోటలను, డ్రిప్ అమర్చిన తోటలను సందర్శించి రైతులకు పంటల సాగు, యాజమాన్య పద్ధతులపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. రాబోయే రెండు నెలల్లో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదయ్యే అవకాశాలు లేనందున రైతులు అధిక పెట్టుబడి అవసరమయ్యే మిరప మరియు వరి సాగు విషయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె కోరారు.



ముఖ్యంగా మిరప సాగుకు భారీ పెట్టుబడులు అవసరమవుతాయని, నీటి కొరత ఏర్పడినట్లయితే పంట తీవ్రంగా దెబ్బతిని రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు మిరప సాగు తగ్గించుకోవాలని, బదులుగా ఉద్యాన పంటలు, కూరగాయలు, పండ్ల తోటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వడం శ్రేయస్కరమని సూచించారు.ఈ పర్యటనలో మధిర డివిజన్ ఉద్యాన అధికారి ఎ. విష్ణు, మిరప నర్సరీ యజమానులు. బొప్పాయి, బంతి, ఆయిల్ పామ్ తోటల రైతులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల అరుదైన రికార్డు

- రాజకీయ చరిత్రలోనే అరుదైన ఘట్టం
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటి వరకు 21సార్లు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జండా ఆవిష్కరణ
- నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం
- 4 ప్రభుత్వాల సాక్షిగా ఒకే గౌరవం
- ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్, రేవంత్ ప్రభుత్వాల్లో మంత్రిగా సేవలు



**హైదరాబాద్, ఖమ్మం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో అరుదైన రికార్డు ఒకటి ఇప్పుడు తెలంగాణ వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేరిట లిఖితం కానుంది. నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో నాలుగు ప్రభుత్వాల్లో మంత్రిగా పని చేసిన అరుదైన రికార్డును ఆయన సొంతం చేసుకున్నారు.ప్రజాస్వామ్యంలో దేశంలో రాజకీయాల్లో పార్టీలు మారతాయి. ప్రభుత్వాలు మారతాయి. కానీ ఒక నేత పట్ల ప్రజావిశ్వాసం మాత్రం చెక్కుచెదర లేదు. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విషయంలో ఇది అక్షర సత్యం. ఈ నేపథ్యంలోనే స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణ చేసే గౌరవం వరుసగా ఆయనకే దక్కుతూ వస్తోంది. ఇప్పటికే 20సార్లు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న తుమ్మల, ఈనెల 15న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 21వసారి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఇదొక సరికొత్త ఘట్టంగా నిలవనుంది.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేయడం ప్రతి నేతకూ లభించే గౌరవం. అలాంటి అరుదైన అవకాశం తుమ్మలకు ఏకంగా 20 సార్లు దక్కడం, ఈనెల 15న 21వ సారి దక్కనుండటం విశేషం.

**- నాలుగు ప్రభుత్వాల్లో మంత్రిగా సేవలు**

1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తుమ్మల నాగేశ్వరరావు, ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలోనే మంత్రి పదవి చేపట్టారు. అప్పటి నుంచి దాదాపు నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతున్న ఆయన, ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్, రేవంత్‌రెడ్డి ప్రభుత్వాల్లో మంత్రిగా వ్యవహరించారు. మైనర్ ఇరిగేషన్, రోడ్లు–భవనాలు, ప్రొహిబిషన్–ఎక్సైజ్, మేజర్–మైనర్ ఇరిగేషన్ వంటి కీలక శాఖలను నిర్వహించిన అనుభవం ఆయనకు ఉంది. ప్రస్తుతం తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

**- ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా**

రాజకీయ ప్రస్థానంలో తుమ్మల ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా గెలుపొందారు. ఈ సుదీర్ఘ ప్రజాజీవితంలో మంత్రిగా ఉన్న దాదాపు ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరణ చేసిన ఘనత ఆయనది. వేర్వేరు రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వాల మార్పుల మధ్య కూడా ఈ గౌరవం వరుసగా దక్కడం ఆయన సుదీర్ఘ ప్రజాజీవితానికి నిదర్శనంగా నిలుస్తోంది.

**- 20 సార్లు జెండా ఆవిష్కరణ, ఇప్పుడు 21వ సారి**

1985 నుంచి 1989 వరకు ఐదుసార్లు, 1995 నుంచి 2003 వరకు తొమ్మిదిసార్లు, 2015 నుంచి 2018 వరకు నాలుగుసార్లు, 2024, 2025 సంవత్సరాల్లో ఒక్కోసారి చొప్పున ఇప్పటివరకు 20 సార్లు తుమ్మల నాగేశ్వరరావు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో 2026 ఆగస్టు 15న 21వసారి ఈ గౌరవం దక్కడం రాజకీయ వర్గాల్లో విశేష చర్చకు దారితీసింది.79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ఈనెల 15న త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా చురుకైన పాత్ర పోషిస్తున్న ఆయనకు, తన సొంత ప్రాంతానికి ఆనుకుని ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ బాధ్యత దక్కడం విశేషంగా చెప్పుకోవచ్చు.

**- రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం**

పార్టీలు మారినా, ప్రభుత్వాలు మారినా, ప్రజాప్రతినిధిగా తన స్థానాన్ని పదిలంగా నిలుపుకుంటూ వస్తున్న తుమ్మల నాగేశ్వరరావు రికార్డు, ఉమ్మడి రాష్ట్ర రాజకీయ చరిత్రలో అరుదైనదిగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. నలుగురు ముఖ్యమంత్రుల పాలనా కాలాల్లో ప్రభుత్వం తరఫున జాతీయ పతాకావిష్కరణ చేసిన అనుభవం చాలా తక్కువ మంది నేతలకు మాత్రమే దక్కుతుంది. ఈ కోణంలో చూస్తే, తుమ్మల నాగేశ్వరరావుది నిరాటంకమైన, స్థిరమైన రాజకీయ జీవితానికి నిదర్శనంగా నిలుస్తోంది.

**- ఇప్పటివరకు తుమ్మల జాతీయ పతాకావిష్కరణ చేసిన సంవత్సరాలు**

1985, 1986, 1987, 1988, 1989, 1995, 1996, 1997, 1998, 1999, 2000, 2001, 2002, 2003, 2015, 2016, 2017, 2018, 2024, 2025.

## ఖమ్మం నగరంలో ఆ 5 హాస్పిటల్స్ లో

# కార్పొరేట్ దోపిడే..?

- రోగం కంటే రోగి బిల్లు భయం..!
- వైద్య పరీక్షల పేరుతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై పెరుగుతున్న ఆర్థిక భారం




**ఖమ్మం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో ఆ అయిదు హాస్పిటల్స్ లో కార్పొరేట్ దోపిడి జరుగుతుంది అంటే అవును అని అంటున్నారు మేధావి వర్గం. ఆ అయిదు హాస్పిటల్స్ కు ఏ చిన్నపాటి జబ్బు చేసి పొరపాటున వెళ్ళితే అంతే సంగతి అని చెప్పక తప్పదు. అక్కడ వైద్యం సంగతి దేవుడికే తెలియాలి. వైద్యం కోసం వెళ్లితే అనేక రకాల అనుమానాలు సృష్టించిన సంఘటనలు కొకొల్లలు. అక్కడ ఉన్న డాక్టర్ తో మాట్లాడే పరిస్థితి ఉండదు. అంతా యాజమాన్యం, మేనేజ్ మెంట్ పేరుతో నిలువు దోపిడి వారి నైజం. ఈ హాస్పిటల్స్ పై నిఘా కూడా ఉండదు. బరితెగించిన వైద్యంతో పాటు మందుల ఖర్చు, డిశ్చార్జ్ బిల్లు కూడా తడిచి మోపుడు అవుతోంది. ఇదంతా జరుగుతున్న కనీసం ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం అటువైపు కనీసం కన్నెత్తి చూడరా అనే అనుమానం కలగ మానదు. ఇగ వివరాలోకి వెళ్లుదాం... చిన్నపాటి జ్వరం వచ్చినా ఆసుపత్రికి వెళ్తే చాలు, రక్త పరీక్ష, మూత్ర పరీక్ష, స్కానింగ్, ఇతర రకాల పరీక్షలంటూ చేతిలో ఓ పొడవాటి జాబితా పెట్టడం సర్వ సాధారణమైపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కో పరీక్షకు వందల రూపాయల నుంచి వేల రూపాయలు ఖర్చవుతుండగా, చివరికి వైద్యం కంటే పరీక్షల బిల్లే రోగికి పెద్ద భారంగా మారుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది.కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో అవసరానికి మించిన పరీక్షలు చేయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వైద్యుడి సంప్రదింపుల ఫీజు, పరీక్షల ఖర్చు, మందుల వ్యయం కలిపి ఒక సాధారణ కుటుంబం భరించలేని స్థాయికి చేరుతున్న సందర్భాలు ఉన్నాయి. రోగం నయం అవుతుందో లేదో తెలియకముందే బిల్లు చూసి గుండె దడపుట్టే పరిస్థితి వచ్చిందని పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- రెఫరల్ దందాపై ఆరోపణలు**

ఇటీవల రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చడ్డా వైద్య రంగంలో రెఫరల్ కమిషన్లు, అవసరానికి మించిన వైద్య పరీక్షలపై తీవ్ర ఆరోపణలు చేయడం చర్చనీయాంశమైంది. వైద్యులు కొన్ని డయాగ్నస్టిక్ కేంద్రాలు, ఆసుపత్రులు లేదా ఇతర సేవలకు రోగులను పంపించే విషయంలో ఆర్థిక ప్రయోజనాలు ఉండకూడదనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు.అయితే, ప్రతి వైద్యుడూ కమిషన్ల కోసం పరీక్షలు రాస్తున్నారనే సాధారణీకరణ సరైంది కాదు. నిజాయితీగా సేవలందిస్తున్న వైద్యులు కూడా ఎంతోమంది ఉన్నారు. అయినప్పటికీ, ఎక్కడైనా అవసరంలేని పరీక్షలు కేవలం ఆర్థిక ప్రయోజనం కోసం చేయిస్తున్నట్లు రుజువైతే అది తీవ్రమైన నైతిక సమస్యగా పరిగణించాల్సిందే.

**- రోగి నమ్మకమే బలహీనతగా మారకూడదు**

వైద్యుడి వద్దకు వెళ్లే రోగి తన ఆరోగ్యం గురించి పూర్తి అవగాహన లేకపోవడంతో డాక్టర్ మాటనే నమ్ముతాడు. ఏ పరీక్ష అవసరం.? ఎందుకు అవసరం.? దాని ఖర్చెంత.? పరీక్ష చేయకపోతే ఏమవుతుంది.? వంటి ప్రశ్నలు అడగడానికి కూడా చాలామంది సంకోచిస్తారు. ఈ నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని అవసరానికి మించి పరీక్షలు చేయించడం నిజమైతే అది కేవలం వ్యాపార సమస్య కాదు.మానవత్వానికి సంబంధించిన ప్రశ్న.

**- పేదల కన్నీళ్లు, మధ్యతరగతి కుటుంబాల అప్పులు**

ఒక రోజు జ్వరం కోసం ఆసుపత్రికి వెళ్లి వేల రూపాయల బిల్లు చెల్లించాల్సి వస్తే రోజువారీ కూలీ కుటుంబం పరిస్థితి ఏమిటి.? నెల జీతంతో కుటుంబాన్ని నడిపించే మధ్యతరగతి వ్యక్తి పరిస్థితి ఏమిటి.? వైద్య ఖర్చుల కోసం అప్పులు చేయడం, బంగారం తాకట్టు పెట్టడం, ఆస్తులు అమ్ముకోవడం వంటి పరిస్థితులు కొన్ని కుటుంబాల్లో కనిపిస్తున్నాయి. అనారోగ్యం ఒక సమస్య అయితే, ఆ అనారోగ్యానికి అయ్యే ఖర్చు మరో సమస్యగా మారుతోంది.

**- ప్రతి పరీక్షకు కారణం చెప్పాల్సిందే**

వైద్య పరీక్షలు అనవసరమని చెప్పడం కాదు. సరైన నిర్ధారణ కోసం అనేక సందర్భాల్లో రక్త పరీక్షలు, స్కానింగ్‌లు, ఇతర పరీక్షలు తప్పనిసరి కావచ్చు. కానీ ప్రతి పరీక్షకు వైద్యపరమైన కారణం స్పష్టంగా ఉండాలి. రోగికి పరీక్ష ఎందుకు అవసరమో, దాని ఖర్చెంత, ఫలితాల ఆధారంగా చికిత్సలో ఏ మార్పు వస్తుందో వివరించే విధానం పెరగాలి. అలాగే అనుమానం ఉన్న సందర్భాల్లో రోగికి రెండో వైద్య అభిప్రాయం తీసుకునే హక్కు ఉందనే అవగాహన కూడా పెంచాలి.




**- వైద్యం సేవా.? వ్యాపారమా.?**

వైద్య వృత్తి అత్యంత గౌరవప్రదమైన సేవా రంగం. వైద్యుడిని ప్రజలు ప్రాణదాతగా భావిస్తారు. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వైద్య రంగంపై ఉంది. రోగి జేబు ఖాళీ చేసి ఆసుపత్రి బిల్లు నింపడం వైద్యం కాదు. రోగి ప్రాణాన్ని కాపాడుతూ, అతని కుటుంబ ఆర్థిక పరిస్థితినీ గౌరవించడం నిజమైన వైద్య సేవ.రెఫరల్ కమిషన్లు, అవసరంలేని పరీక్షలు, పారదర్శకత లేని బిల్లింగ్ వంటి ఆరోపణలపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. నిజం తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో నిజాయితీగా సేవలందిస్తున్న వైద్యుల ప్రతిష్ఠకు భంగం కలగకుండా ఆధారాలతోనే చర్యలు ఉండాలి. రోగి నమ్మకం మీద సంపాదించిన ప్రతి రూపాయి విలువైనదే కావచ్చు. కానీ ఆ రూపాయి వెనుక ఒక పేద కుటుంబం కన్నీరు ఉంటే, ఆ సంపాదనను సమాజం ప్రశ్నించాల్సిందే. ఇది ఇలా ఉండగా ఆ అయిదు హాస్పిటల్స్ ఎక్కడ ఉన్నాయి, వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అనే అనుమానం ప్రతి ఒక్కరికి వచ్చే ప్రశ్న. అక్కడ పనిచేసే వైద్యులే యాజమాన్యంగా చెలామణి అవుతున్నారు. వారంతా వైద్యాన్ని వ్యాపారంగా మలుచుకొని రియల్ ఏస్టేట్, షేర్స్ ఇతర రంగాలలో పెట్టుబడులు పెట్టి పెద్ద వ్యాపారాలు చేస్తున్నారు అనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఈ పేరుతో వారంతా దోపిడి చేయడం వెన్నతో పెట్టిన విద్యగా అని చెప్పక తప్పదు. ఆ హాస్పిటల్స్ లో రోగికి, వారి బంధువులకు కనీసం డాక్టర్ గాని, యాజమాన్యం గాని సరైన సమాధానం చెప్పరు. మరోవైపు రోగితో పాటు, వారి బంధువులు, స్నేహితులు సైతం వైద్యం పై ప్రశ్నస్తే దురుసుగా సమాధానం ఇవ్వడం వారి నైజం అని రోగుల బంధువులు సైతం పలుమార్లు ఫిర్యాదు చేసిన సందర్భాలు లేకపోలేదు. ఆయా హాస్పిటల్స్ పై ఇప్పటికైనా సంబంధించిన వైద్య ఆరోగ్యశాఖ ఛైర్మెన్, జిల్లా ఉన్నాధికారులు సైతం చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

# ఏడాది నిండని పసికందులాంటి కార్పొరేషన్ ను చిదిమేయకండి

- కొత్తగూడెం కార్పొరేషన్ 'అర్బన్ ఛాలెంజ్ ఫండ్'కు అర్హత సాధించిపెట్టా
- డిపిఆర్ టెండర్లలో పూర్తి పారదర్శకత పాటిస్తాం
- విమర్శల నివృత్తికే ఆన్‌లైన్ టెండర్లకు ఆదేశం
- రూ.9.60 కోట్ల అవినీతి ప్రచారం అబద్ధం
- అబద్ధపు ప్రచారంతో ప్రజల్లో అనుమానాలు సృష్టించొద్దు
- అది నీతి అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు తప్పవు
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు



**ఖమ్మం, కొత్తగూడెం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా నిధులు వెచ్చించి పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, ఆయా పనులకు సంబంధించిన డిపిఆర్ తయారీ టెండర్లలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిధులు మంజూరు కానున్నాయని, పనుల అంచనాల ప్రకారమే కేంద్ర గ్రాంట్లు, రాష్ట్ర వాటా మరియు బ్యాంకుల రుణాల ద్వారా నిధుల సమీకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా లక్ష కోట్ల కేంద్ర సహాయంతోపాటు 25 శాతం కేంద్రం, 25 శాతం రాష్ట్రం, 50 శాతం బ్యాంకు రుణం ఉంటుందని, ఇందులో భాగమైన 26 మున్సిపాలిటీల్లో ఖమ్మం కార్పొరేషన్‌కు రూ.2,670 కోట్ల రుణం వస్తుండగా, కొత్తగూడెం కార్పొరేషన్‌కు రూ.600 కోట్ల రుణం అడిగామని వివరించారు. అభివృద్ధి పనుల నిధులపై కాకుండా కేవలం 'వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక టెండర్'కు సంబంధించి కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే కూనంనేని మండిపడ్డారు. రూ.600 కోట్ల అంచనా పనులకు 1.6 శాతం చొప్పున డిపిఆర్ టెండర్ ఒప్పందం కుదిరితే, అందులో ఏకంగా రూ.9.60 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించడం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో నల్గొండలో 1.6 శాతం, మహబూబ్‌నగర్‌లో రూ.1,000 కోట్ల పనులకు 1.5 శాతంతో ఇలాగే డిపిఆర్ ఒప్పందాలు కుదిరాయని గుర్తుచేశారు. ఇతర పట్టణాలు, మున్సిపాలిటీల్లోనూ ఇదే విధానంలో టెండర్లు జారీ అయినప్పుడు లేని అవినీతి కేవలం కొత్తగూడెంలోనే ఎలా జరుగుతుందని, అక్కడ కూడా అవినీతి జరిగినట్లేనా అని నిలదీశారు. ఆరు నెలల పసిపిల్లలాంటి కొత్తగూడెం కార్పొరేషన్‌ను పురిటిలోనే చంపాలని కుట్రలు చేస్తున్నారని, అసలు నిధులే విడుదల కాకుండా డిపిఆర్ ఫీజులో కోట్ల రూపాయల అవినీతి ఎలా జరుగుతుందో చెప్పాలన్నారు. కొందరు పనిగట్టుకొని ప్రజల్లో అపోహలు సృష్టించారని, ప్రజల్లో ఉన్న సందేహాలు, అపోహలను నివృత్తి చేయడానికి ఆఫ్‌లైన్ డిపిఆర్ విధానాన్ని రద్దు చేసి ఆన్‌లైన్ టెండర్లకు ఆదేశాలు ఇచ్చామని స్పష్టం చేశారు. డిపిఆర్ శాతాన్ని 0.5 శాతానికి లేదా మరింత తగ్గించే సామర్థ్యం ఉన్నవారు ఆన్‌లైన్ టెండర్లలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. చుంచుపల్లి ఉమ్మడి పంచాయతీ 45 ఏళ్లుగా సీపీఐ అధీనంలోనే ఉందని, ప్రజాదరణ లేకపోతే తాము ఎన్నికల్లో గెలుస్తామా అని ప్రశ్నించారు. గతంలో ప్రపంచ బ్యాంకు రుణం (టీఎండీపీ) విధానాన్ని వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజాప్రతినిధులు లేదా అధికారులు ఎవరైనా తప్పులకు పాల్పడినా, పేదలను మోసం చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని, అనవసర ఆరోపణలు చేస్తే వెంటాడతామని హెచ్చరించారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, విద్యా సంస్థలు, క్రీడా ప్రాంగణాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన వివరించారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, నాయకులు ఎండి యూసుఫ్, మునిగడప వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరావు, మునిగడప పద్మ, బోయిన విజయ్ కుమార్, గడ్డం శాంతిప్రియ, గడ్డం వెంకటేశ్వరావు, నామా కీర్తి, కూరపాటి సుధాకర్, బండి నర్సింహా, ధనలక్ష్మి , దుర్గయ్య, కళావతి, శ్యామల, మంద నాగమణి, మద్దాల హరిత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# వీళ్ళు రౌడీలా...? విలేకరులా...?

- సభ్య సమాజాన్ని సర్వనాశనం చేస్తున్నారు
- బాధ్యత గల విలువలు కనపడని వైనం...!
- వి.ఎం బంజర టూ దమ్మపేట వయా ఎమ్మెల్యే
- బరాబర్ వార్తలు రాస్తామంటూ హల్చల్
- గతంలో ముగ్గురిని కట్టుదిట్టం చేస్తే పారిపోయిన పరిస్థితి
- బాధ్యత గల పాత్రికేయులకు ఎదురవుతున్న చేదు అనుభవాలు
- పల్లె ప్రకృతి వనంలో ఏం చేస్తారో..!
- 33 కెవి సబ్ స్టేషన్ లొకేషన్లో ఎందుకున్నారు..!
- యూనియన్ లీడర్ ని లెక్క చేయని దుస్థితి
- ఒకటి కాకుంటే ఇంకోటి అనే ధీమా....?

**ఖమ్మం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** మూల స్తంభాలలో ఒకటిగా భావించే పత్రిక రంగాన్ని భ్రష్టు పట్టిస్తున్న తీరు ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చర్చనీ అంశమైంది, వారిదిగా పని చేయాల్సిన దుర్బుద్ధితో కూడిన పాత్రికేయులు దురాశవంతులు అవుతున్నారు. తాజాగా ల్యాబ్ టెక్నీషియన్, యజమానిని కొందరు భయభ్రాంతులకు గురి చేసిన తీరు, పాత్రికేయులంతా ఇంతేనేమో, బెదిరించి నగదులు గుంజుకోవడమే వారి నైజం ఏమో, అంటూ, స్థానికంగా ఎన్నో ఏళ్ల నుంచి ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా పనిచేసే పాత్రికేయులకు కూడా ప్రస్తుతం చెడ్డ పేరు వస్తుందని పలువురు నిరాశ భావం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ప్రధాన పత్రికల్లో పని చేసేందుకు కాదు, ఏదైనా ఒక పత్రిక ఉండాలి, దానితో బెదిరింపులకు పూనుకోవాలి, అన్న తీరు వియ్యం బంజర కు చెందిన ముగ్గురు చేసిన బీభత్సం ప్రస్తుతం దమ్మపేటలోని హాట్ టాపిక్ గా మారింది. అందులో ప్రధాన పాత్ర వహిస్తున్నది మహిళేనని, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేకమంది ఆరోపిస్తున్నారు. మహిళ మాట్లాడిన తీరు వింటే ఎంతటి కండలు తిరిగిన వ్యక్తికైనా ఒళ్ళు గగ్గుర్లు పుట్టాల్సిందే. స్థానిక అశ్వరావుపేట శాసనసభ్యులు పేరు చెబుతూ వి ఎం బంజర కు చెందిన ఓ మహిళ (విలేఖరి), పురుషుడు (ల్యాబ్ ఓనర్ మరియు విలేఖరి), మరో పురుషుడు ( విలేఖరి ప్రధాన సంస్థ టీవీ నైన్ పేరు చెప్పుకుంటున్నారు) విలేకరిగా చలామణి అవుతూ వివిఎం బంజర కు చెందిన మహిళ సత్తుపల్లి మండలంలోని అనేక అవకతవకలకు పాల్పడిందని, నేరుగా అధికారులని టార్గెట్ చేసి నగదు వసూలు చేసుకునేదని, తప్పుదారి అధికారులకు తమ తప్పిదాలు, బహిర్గతమవుతాయన్న భయంతోటి కొంత మేరకు నగదు చెల్లించే వాళ్ళమని దమ్మపేట మండలానికి చెందిన ఓ పాత్రికేయుడుకి రహస్య పరిశోధనలో తేలింది. పెనుబల్లి మండలంలోని వియ్యం బంజర లో నిర్వహిస్తున్న ల్యాబ్లో గతంలో కూడా అనేక ఆరోపణలు అనేకంగానే ఉన్నప్పటికీ, తప్పుడు పత్రాలు నమోదైన విషయాలలో రోగులు, కుటుంబ సభ్యులు భయభ్రాంతులైన సంఘటనలు, దీనస్థితికి వెళ్లి రోగులతో పాటు కుటుంబ సభ్యులు కూడా దిక్కుతోచని స్థితికి వెళ్ళిన పరిణామాలు అనేకంగానే ఉన్నాయని స్థానికులు తెలుపుతున్నారు. మరొకరు మాత్రం వీరిద్దరికి కొమ్ము కాస్త ఉండటం, ప్రయాణ విషయాలలో బెదిరింపులలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ ఉండటం, వృత్తి వ్యవహారరీతిగా అలమరుచుకున్నారు.

**- నిఘా విధిస్తే ఆటలు కట్ అవుతాయి**

వేరువేరు దూర ప్రాంతాలకు చరవాణి ద్వారా ప్రభుత్వ అధికారులను, వ్యాపారస్తులను, ఉద్యోగస్తులను బెదిరింపులకు పాల్పడుతున్న అగంతకులపై నిఘా వ్యవస్థ కన్ను పెడితే ఖచ్చితంగా చిక్కుతారని, సమాజంలో అంత చిక్కని రహస్యాలతో కాలం వెళ్లబుచ్చుతున్న పత్రికల పేర్లు చెప్పే అభ్యర్థులపై నిఘా వ్యవస్థ ప్రత్యేక నిఘా విధించి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**టీవీ9 పేరు చెప్పారూ..! పరారయ్యారు..!!**

యూనియన్ ప్రెసిడెంట్ రంగ ప్రవేశంతో వివిఎం బంజర పాత్రికేయులు ఒక్కసారిగా అవ్వక్కయ్యారు. క్షణాల్లో వస్తామని , నమ్మ బలికించి మోసం చేశావని కోపోద్రహానికి గురయ్యారు. చరవాణి ద్వారా ఫోన్ చేసి అక్కడ ఏం చేస్తున్నారో తెలియదు గాని పార్కెల గండి పల్లె ప్రకృతి వనం లో ఉన్నామని, కొంతసేపు చెప్పి, 33 కెవి సబ్ స్టేషన్ లొకేషన్ ను కొంతసేపు, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేరు చెప్పిన దాఖలాలు కూడా వారు మాట్లాడిన సంభాషణ ఆడియో పరంగా స్పష్టమవుతుంది. ఏకంగా యజమాని ఫోన్ నే తీసుకొని దమ్మపేట పోలీసు అధికారులు చిక్కుల్లో వియం బంజర విలేకరులు చిక్కారు.

# విద్యుత్ శాఖ క్రికెట్ పోటీల్లో ఖమ్మం జిల్లా గెలుపు





**ఖమ్మం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** టి ఎస్ ఎన్ పి డి సి ఎల్ జోనల్ స్థాయి క్రికెట్ పోటీలు వరంగల్ వేదికగా జరిగాయి. ఈ పోటీల్లో ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ ఉమ్మడి జిల్లాలతో పాటు కార్పొరేట్ కార్యాలయం జట్లు పాల్గొన్నాయి. గత మూడు రోజులనుంచి వరంగల్ లోని టి వి వి స్టేడియం లో జరుగుతున్న ఈ క్రికెట్ టోర్నమెంట్ లో ఖమ్మం విద్యుత్ శాఖ టీం విజయం సాధించింది.14 మంది సభ్యులతో కూడిన ఉమ్మడి ఖమ్మం జిల్లా టీం కు రామకృష్ణ రావు (ఏడిఈ) సార్ధ్యం వహించారు.నిన్న జరిగిన సెమీ ఫైనల్ లో వివేక్ 5 వికెట్లతో కరీంనగర్ జట్టును ఓటమి పాలు చేశారు.ఇవ్వాళ జరిగిన ఫైనల్ లో వరంగల్ ఆపరేషన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 146/6 పరుగులు చేయగా లక్ష్య చేదనలో ఖమ్మం జట్టు కేవలం 16.5 ఓవర్లలో పూర్తి చేసింది.పోలూరి సతీష్ బ్యాటింగ్ తోపాటు బౌలింగ్ లో కూడా రాణించి జట్టును విజయ తీరాలకు చేర్చి,మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలబడ్డాడు.బెస్ట్ బ్యాట్స్ మెన్ ఆఫ్ ది టోర్నమెంట్ జీ కృష్ణ,బెస్ట్ బౌలర్ ఆఫ్ ది టోర్నమెంట్ వివేక్ లు ఎంపికయ్యారు.మూడు రోజులుగా జరిగిన ఈ క్రికెట్ టోర్నమెంట్ లో విజయం సాధించిన ఖమ్మం జట్టును జీ ఎం హెచ్ ఆర్ డి హేమంత్ కుమార్ అభినందించారు.

# ఎల్లమ్మకు భక్తుల బోనాల సమర్పణ..



**రాయదుర్గం , ఆగస్టు 13, నేటి శుభోదయ :** రాయదుర్గం పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో శ్రీను,ఆరుణ దంపతుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ పూజలు, ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, డప్పు చప్పుళ్ల నడుమ భక్తి గీతాలు ఆలపిస్తూ ఊరేగింపుగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మేకపోతును బలి ఇచ్చి, బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆండాలమ్మ శివశక్తులు రంగంలోకి వచ్చి భవిష్యవాణి చెప్పడంతో భక్తులు ఆధ్యాత్మిక పారవశ్యంలో మునిగిపోయారు. సంప్రదాయ నృత్యాలు, డప్పు వాయిద్యాలతో ప్రశాంత్‌నగర్ పరిసరాలు జాతర శోభను సంతరించుకున్నాయి. పెద్ద సంఖ్యలో మహిళలు, యువత పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 255/1 లో గల మాదిగల భూములు మాదిగలకే కేటాయించాలి

- ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి




**హయత్ నగర్, ఆగస్టు 13, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండల పరిధిలోని హన్మగల్ హయత్ నగర్ ముదిరాజ్ కాలనీ అనుకోని ఉన్న సర్వే నెంబర్255/1 లో మొత్తం 74 ఎకరాల 37 గుంటల స్థలం ఉంది.అందులో రైతులు 56 ఎకరాల భూమిని వారి అవసరాలకు విక్రయించడం జరిగింది.ఇందులో మిగతా 18 ఎకరాల భూమి కొంతమంది కొంతభాగం రైతులు సాగు చేస్తుండగా కొంతభాగం రైతులు తమ అవసరాల కోసం విక్రయించారు.ప్రస్తుతం స్థలం ఖాళీగా కనిపించడంతో ప్రభుత్వం లాక్కోవడానికి ప్రయత్నిస్తుందన్న నేపద్యంలో పలువురు రైతులు మరియు కొనుగోలుదారులు కొన్ని రోజుల క్రితం సుధీర్ రెడ్డి గారిని కలవడం జరిగింది.దానిలో భాగంగా సుధీర్ రెడ్డి ఈరోజు అట్టి ప్రదేశానికీ చేరుకొని బాధిత రైతులు మరియు కొనుగోలుదారులతో మాట్లాడడం జరిగింది.ఇట్టి ప్రభుత్వంతో కొట్లాడైన సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.గత బారాస పార్టీ ప్రభుత్వ హయంలో ఇట్టి రైతుల విషయంలో ప్రభుత్వంచే మాట్లాడి తగు న్యాయం చేయడం జరిగింది అని గుర్తు చేశారు.ప్రస్తుతం రైతులకు ఎలాంటి చట్టపరమైన హక్కులు లేకుండా ఇట్టి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది అని అన్నారు.పేదల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని,బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు.ఇట్టి కార్యక్రమంలో హయత్ నగర్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్,మల్లీశ్వరి రెడ్డి,ప్రదీప్,మధు,ఇంద్రకరణ్,మల్లేష్ రైతులు నగేష్,స్కైలాబ్,శ్రీరాములు,శ్యామ్,ప్రవీణ్, గంగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
శుక్రవారం | హైదరాబాద్
14 - 08 - 2026
www.netisubhodaya.com


## హర్ ఘర్ తీరంగా దేశభక్తి చాటుదాం

**- ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరవేద్దాం**




**కొత్తపేట, ఆగస్టు 13, నేటి శుభోదయ :** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బిజెపి ఎక్స్ అధికార ప్రతినిధి రంగారెడ్డి జిల్లా జంగారెడ్డి ఎలిమినేట్ తన నివాసం పై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, దేశ సమైక్యత, సమగ్రత, గౌరవాన్ని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన జాతీయ జెండా కేవలం ఒక పతాకం మాత్రమే కాదు... కోట్లాది భారతీయుల త్యాగాలకు, స్వాతంత్ర్య సమర యోధుల పోరాటానికి, దేశ గౌరవానికి ప్రతీక.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయి కోటి పవన్ కుమార్ బీజేపీ కొత్తపేట డివిజన్ అధ్యక్షులు శ్రీ మంచి రాజేష్ కుమార్, సుందర్ నారాయణ తిరుమల్, రామకృష్ణ, గట్టు మహేష్, సందీప్ శ్రీనివాస్ రెడ్డి, గట్టు శివ, పాటిల్, తదితరులు పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.

## మాదాయిపల్లి గేటు దగ్గర నూతన బస్టాండ్ నిర్మాణం ఎప్పుడు?

- **నెలలు గడుస్తున్నా కొత్త బస్టాండ్ నిర్మాణం ఊసే లేదు!**
- **బిజెపి నాయకుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్**





**తలకొండపల్లి, ఆగస్టు 12, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మాదాయిపల్లి గేట్ సమీపంలో ఉన్న బస్టాండ్ శిథిలావస్థలో వుంది కూల్చారు. నెలలు గడుస్తున్నాను తన నిర్మాణం చేపట్టడం లేదని,బిజెపి నాయకుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నెలలు గడుస్తున్నా నూతన బస్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంపై ప్రయాణికులు,స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, నూతన బస్టాండ్ నిర్మిస్తామన్న వ్యక్తులు ఇప్పటివరకు బస్టాండ్ ప్రారంభోత్సవానికి భూమి పూజ కూడా నోచుకోకపోవడం శోచనీయం,మాదాయిపల్లి, చౌదర్‌పల్లి తదితర గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రజలు,విద్యార్థులు,వాహనదారులు బస్టాండ్ సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారు. వర్షం, ఎండ సమయంలో ప్రయాణికులు రోడ్డుపైనే బస్సుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నూతన బస్టాండ్ నిర్మాణ పనులను ప్రారంభించాలని స్థానికులు,వాహనదారులు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.

## ఆశ్రమ పాఠశాలల్లో డీటీడీఓ నాగసాగర్ తనిఖీలు



**మంథని/భూపాలపల్లి, ఆగస్టు 13, నేటి శుభోదయ :** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భోజనం, వసతులు అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలనిజిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగసాగర్ తెలిపారు. గురువారం మేడిపల్లి, మహదేవ్‌పూర్, కాళేశ్వరం ఆశ్రమ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు, వసతులు, పాఠశాలల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలికల పాఠశాలల్లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, భోజనం, వసతులు, పాఠశాలలో ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.మహదేవ్‌పూర్ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన డీటీడీఓ, భోజన నాణ్యత, అమలు చేస్తున్న కామన్ మెనూపై విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.మూడు పాఠశాలల్లో కామన్ మెనూ సక్రమంగా అమలు అవుతున్నట్లు, ఉపాధ్యాయులు రూపొందించిన లెసన్ ప్లాన్స్ సంతృప్తికరంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల మధ్య సమన్వయం బాగుందని, పాఠశాలల్లో సానుకూల వాతావరణం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన సందర్భంగా వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాలేదనీ, విద్యార్థులందరూ సంతోషంగా ఉన్నట్లు గుర్తించినట్లు డీటీడీఓ నాగసాగర్ తెలిపారు.పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా నాగోల్‌లో ఘనంగా తిరంగా ర్యాలీ




**నాగోల్, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా అభియాన్లో భాగంగా నాగోల్ డివిజన్ పరిధిలో ఈరోజు హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు.దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ సేవా స్ఫూర్తిని ప్రజల్లో మరింతగా పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ ర్యాలీలో బీజేపీ ఎల్‌బీ నగర్ ఇంచార్జ్ సామ రంగారెడ్డి, నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జాతీయ జెండాలను చేతబట్టి, భారత్ మాతాకీ జై, వందే మాతరం వంటి నినాదాలతో ర్యాలీ కొనసాగింది. యువత, మహిళలు, విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు.త్రివర్ణ పతాకం కేవలం ఒక జెండా కాదని, అది భారతదేశ గౌరవానికి, స్వాతంత్ర్యానికి, త్యాగానికి, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులు, దేశ సరిహద్దుల్లో నిరంతరం సేవలందిస్తున్న వీర జవాన్ల త్యాగాలను ప్రతి భారతీయుడు ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని నాయకులు పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై భారతదేశం తన సామర్థ్యాన్ని మరింత బలంగా చాటుకుంటోందని, ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ లక్ష్యాల దిశగా దేశం ముందుకు సాగుతోందని తెలిపారు.ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయడం ద్వారా దేశభక్తి భావనను ప్రతి కుటుంబానికి చేరువ చేయాలని, యువతలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించాలని అన్నారు.త్రివర్ణ పతాకాన్ని గౌరవంగా ఎగురవేయడంతో పాటు, దాని విలువలను మన జీవితాల్లో ఆచరించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు.దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, కుల, మత, ప్రాంతాలకు అతీతంగా "దేశం ముందు – మనమంతా ఒక్కటే" అనే భావనతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, బీజేవైఎం నాయకులు, విద్యార్థులు, యువత, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు**



**మంథని/పెద్దపల్లి, ఆగస్టు 13, నేటి శుభోదయ :** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి శ్రీరాములు తెలిపారు.గురువారం అదనపు కలెక్టర్ బి శ్రీరాములు సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను డీసీపీ రామ్ రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి శ్రీరాములు మాట్లాడుతూ, ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు ముఖ్య అతిథిగా హాజరు అవుతారని అన్నారు . స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని అన్నారు. పెరేడ్ నిర్వహణ సంబంధించి చేస్తున్న రిహార్సల్స్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి .ప్రకాష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యం చేరండి - ఎస్ఐ చెన్నారెడ్డి

**షాబాద్ నగర్‌కుంట చౌరస్తాలో వాహన దారులకు స్పెషల్ డ్రైవ్**



**షాబాద్, ఆగస్టు 13, నేటి శుభోదయ :** షాబాద్ మండల పరిధిలోని నగర్‌కుంట చౌరస్తా వద్ద షాబాద్ సబ్ ఇన్‌స్పెక్టర్ చెన్నారెడ్డి నేతృత్వంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా రహదారి నిబంధనలు పాటించని వాహనదారులకు చలానాలు విధించడమే కాకుండా రోడ్డు భద్రతపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు తనిఖీల సమయంలో ఎస్ఐ చెన్నారెడ్డి మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని అలాగే వాహనం నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ వంటి అవసరమైన పత్రాలను వెంట ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ప్రాణ రక్షణగా నిలుస్తుందని కుటుంబ సభ్యుల సంక్షేమం దృష్ట్యా ప్రతి ఒక్కరూ వాహన చోదన నిబంధనలను పాటించాలని సూచించారు అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు ఈ తనిఖీలు మరియు ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## వాత్సల్య ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలి

**- కూతురు మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు**




**ఖమ్మం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** తన 16 ఏళ్ల కుమార్తె చల్లా హేమశ్రీ మృతికి కారణమైన వాత్సల్య ఆసుపత్రి సిబ్బంది, సంబంధిత వైద్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కొణిజర్ల మండలం బస్వాపురం గ్రామానికి చెందిన చల్లా రమేష్ ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. ఆసుపత్రిని సీజ్ చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఈ నెల 9న తన కుమార్తె హేమశ్రీ అనారోగ్యానికి గురికావడంతో స్థానికంగా ఆర్‌ఎంపీగా పనిచేస్తున్న మారుతి సంపత్ వద్దకు తీసుకెళ్లినట్లు రమేష్ తెలిపారు. అనంతరం ఆమెను ఖమ్మంలోని వాత్సల్య ఆసుపత్రికి తరలించారని, అక్కడ చికిత్స అందించిన కొద్దిసేపటికే బ్రెయిన్ డెడ్ అయి మృతి చెందినట్లు తమకు తెలిపారని పేర్కొన్నారు.తన కుమార్తె మృతిపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి ఆసుపత్రికి వెళ్లిన సమయంలో కొందరు తమను బెదిరించి భయభ్రాంతులకు గురిచేశారని రమేష్ ఆరోపించారు. ఆసుపత్రి యాజమాన్యం, సంబంధిత వైద్యుల వ్యవహారంపై తమకు అనుమానాలు ఉన్నాయని, మృతికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించాలని కోరినప్పటికీ సరైన సమాధానం ఇవ్వలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.అంతేకాకుండా తమపై దాడికి పాల్పడి, దుర్భాషలాడుతూ బెదిరింపులకు గురిచేశారని, తన కుమార్తె మృతదేహాన్ని బలవంతంగా తీసుకెళ్లే పరిస్థితి ఏర్పడిందని రమేష్ ఆరోపించారు. ఆసుపత్రి యాజమాన్యం తరఫున కొందరు తమకు నష్టపరిహారం అందించే ప్రయత్నం చేసినప్పటికీ, మరికొందరు వ్యక్తులు ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారని తెలిపారు.

**- ఆసుపత్రిపై విచారణ జరిపించాలి**

వాత్సల్య ఆసుపత్రిలో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, వైద్యపరమైన నిర్లక్ష్యం ఏమైనా జరిగిందా అనే విషయాన్ని తేల్చాలని రమేష్ కోరారు. బాధ్యులుగా తేలిన వైద్యులు, ఆసుపత్రి యాజమాన్యంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు.ప్రభుత్వ వైద్యాధికారులతో విచారణ జరిపించి, ఆసుపత్రి నిర్వహణ, వైద్యుల అర్హతలు, చికిత్సా విధానం తదితర అంశాలను పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తన కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతానని రమేష్ తెలిపారు.

## కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన కుర్దుల్పేట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు



**నిజామాబాద్ రూరల్, సిరికొండ, ఆగస్టు 13, నేటి శుభోదయ :** సిరికొండ మండలం లోని కుర్దులపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప సర్పంచ్ సతీష్ నాయకత్వంలో గ్రామంలో పర్యటిస్తున్నారు.ప్రభుత్వం ప్రకటించిన కొత్త ఆసరా పింఛన్ల ధర్కస్తులూ ఇంటింటికి వెళ్లి స్వీకరిస్తున్నారు.. వృద్ధులు.వితంతువులు కార్యాలయం తిరుగులేరు కాబట్టి వారికి కావలసిన సర్టిఫికెట్లు అన్ని తీసుకొని దరఖాస్తుదార్ల ఇంటికి వెళ్ళి వారినుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు..ముఖ్యంగా వికలాంగులకు ఈ విషయంలో ప్రాముఖ్యత ఇస్తున్నారు.. అర్హులు ఎవరు నష్టపోకుండా అందరికి ఫిన్షన్లు రావడానికి చేస్తున్న ప్రయత్నం పలువురినుండి ప్రశంశలు అందుకుంది

## ప్రమాదకరమైన మలుపు వద్ద పొలాల్లోకి దూసుకెళ్లిన కారు - అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర నిరసన



**నిజామాబాద్ రూరల్, సిరికొండ, ఆగస్టు 13, నేటి శుభోదయ :** సిరికొండ మండలం కేంద్రం నుండి భీంగల్ వెళ్లే ఆర్ అండ్ బి (R&B) ప్రధాన రహదారిపై ఒక ప్రమాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. న్యాయనంది తాల్లకుంట సమీపంలోని తీవ్రమైన మలుపు వద్ద, ఒక కారు నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. అదృష్టవశాత్తూ, ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం అందుతోంది.ఈ సంఘటనకు ప్రధాన కారణం రోడ్డుపై ఎటువంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడమేనని స్థానికులు మరియు ప్రత్యక్ష సాక్షులు ఆరోపిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారుల తీవ్ర నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని వారు మండిపడ్డారు.స్థానికుల కథనం ప్రకారం, ఇదే మలుపు వద్ద గతంలో కూడా ఎన్నో ప్రమాదాలు జరిగాయి. రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు మరియు దట్టమైన చెట్లు పెరగడం వల్ల, వాహనం మలుపు దగ్గరకు వచ్చే వరకు కూడా మలుపు కనిపించడం లేదు. దీనివల్ల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండటానికి అవకాశం లేకుండా పోతోంది. అధికారులకు ఈ సమస్య గురించి తెలిసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు వాపోయారు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, రోడ్డు పక్కన ఉన్న చెట్లు మరియు ముళ్ళ పొదలను తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, ఈ ప్రమాదకరమైన మలుపు వద్ద వాహనదారుల హెచ్చరిక కోసం వెంటనే ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కూడా గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న స్వామి ఆలయం కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో వర్షాలు కురవాలని,గ్రామంలో ఉన్న మల్లన్న దేవాలయంలో అంతా మీ చలవే అని వేడుకున్నారు.అనంతరం కురుమ యాదవ సంఘం సభ్యులు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు లేక రైతులు బాగా ఇబ్బంది పడుతున్నారని తొందరగా వర్షాలు పడేలా మల్లన్న స్వామి చేస్తాడు అని పాడి పశువులను పంటలను ఆ మల్లన్న స్వామి రక్షిస్తాడు అని తెలిపారు.ఏనో సంవత్సరాలుగా ఎలిమినేడు గ్రామంలోని ప్రతి ఒక కుటుంబాని ఆ మల్లన్న స్వామి ఎల్లవేళలా ఆశీర్వదించి కాపాడుతున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన..

### నేల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం



**షాబాద్, ఆగస్టు 13, నేటి శుభోదయ :** రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై) ఆధ్వర్యంలో నేల ఆరోగ్యం, భూసార పరీక్షల ప్రాముఖ్యత, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, మాతృభూమి పరిరక్షణపై షాబాద్ మండలంలోని పీఎం శ్రీ పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థినీ, విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. రంగారెడ్డి జిల్లా భూసార పరీక్ష కేంద్రం, రాజేంద్రనగర్‌కు చెందిన వ్యవసాయ అధికారులు ఎ. సునీత, కె. రాజేష్ కుమార్ విద్యార్థులకు భూసార పరీక్షల విధానాన్ని ప్రయోగపూర్వకంగా వివరించారు.భూమిలోని పొటాషియం, కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్, కార్బన్ వంటి పోషకాలతో పాటు పీహెచ్, ఎలక్ట్రికల్ కండక్టివిటీ (ఈసీ) తదితర అంశాలను పరీక్షల ద్వారా ఎలా గుర్తించాలో విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు. భూమిలో పెరుగుతున్న కాలుష్యం, భారీ లోహాల కాలుష్యాన్ని తగ్గించే మార్గాలు, పంటలకు అవసరమైన పోషకాలను సరైన మోతాదులో అందించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కవిత, సైన్స్ ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి బాబ్య నాయక్, ఫిజిక్స్ ఉపాధ్యాయులు రాఘవేందర్‌తో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం.. గ్రామ దేవతలకు ముడుపులు



**నిజామాబాద్ రూరల్, ధర్పల్లి, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ధర్పల్లి మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రావణ మాసం సందర్భంగా గురువారం గ్రామ దేవతలకు ముడుపులు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విడిసి చైర్మన్ ఆర్మూర్ రంజిత్ మాట్లాడుతూ.. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం ముడుపులు కట్టి, శ్రావణమాసం అనంతరం విప్పి గ్రామ దేవతలకు మొక్కులు చెల్లిస్తామన్నారు. సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, విడిసి సభ్యులు, వార్డ్ సభ్యులు, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి ఉన్నారు.

## ఎన్టీఆర్ కాలనీలో ప్రభుత్వ ఇండ్ల స్థలాల కబ్జా

### - విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వినతి



**నిజామాబాద్ రూరల్, ధర్పల్లి, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ధర్పల్లి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో నిరుపేదలకు కేటాయించిన ప్రభుత్వ ఇండ్ల స్థలాల కబ్జా, అక్రమ విక్రయాలపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, బాధితులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా 6.వార్డు సభ్యులు మంచీకంటి ప్రశాంత్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ఎన్టీఆర్ కాలనీలో ఇండ్ల స్థలాలను మంజూరు చేసిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అయితే, స్థలాలు పొందిన నిరుపేదలు తమ ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో ఇళ్లు నిర్మించుకోలేకపోయారని తెలిపారు. ఈ బలహీనతను ఆసరాగా చేసుకుని కొందరు అక్రమార్కులు, కబ్జాదారులు ఎలాంటి హక్కులు లేకపోయినప్పటికీ నకిలీ (ఫేక్) డాక్యుమెంట్లు సృష్టించి, ఆ భూములను ఇతరులకు అక్రమంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు.ఈ అక్రమ విక్రయాల వల్ల నిజమైన అర్హులైన పేదవారు తమ న్యాయమైన హక్కులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారు స్పందించి వెంటనే క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపించాలని, నకిలీ పత్రాలతో కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అక్రమార్కుల చేతుల్లో ఉన్న స్థలాలను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని, నిజమైన పేదలకు అందేలా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పై ధర్పల్లి గ్రామ సర్పంచ్ మరియు తహసీల్దార్ గార్లు సమగ్ర విచారణ జరిపించి పేదలకు అండగా నిలువాలని కోరారు

## సిరికొండలో ఘనంగా "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ



**నిజామాబాద్ రూరల్, సిరికొండ, ఆగస్టు 13, నేటి శుభోదయ :** భారతీయ జనతా పార్టీ సిరికొండ మండల అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 9 గంటలకు సిరికొండ మండల కేంద్రంలో "హర్ ఘర్ తిరంగా" ర్యాలీని ఘనంగా నిర్వహించారు.సిరికొండ అంగడి బజార్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు జాతీయ పతాకాలను చేతబూని దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటి ముందు జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జాతీయ జెండా కేవలం ఒక పతాకం కాదని, దేశ ఐక్యత, సమగ్రత, త్యాగాలకు ప్రతీక అని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయతా స్ఫూర్తిని చాటారు.

# దేశభక్తి స్ఫూర్తితో హర్ ఘర్ తిరంగా యాత్ర



**కేశంపేట, ఆగస్టు 13, నేటి శుభోదయ :** కేశంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ కణం ఉదయ్ కుమార్ గౌడ్, కో-కన్వీనర్ కంచుకోట మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ యాత్రలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలు చేస్తూ యాత్ర సాగడంతో కేశంపేట్ మండల కేంద్రం జాతీయ స్ఫూర్తితో మార్మోగింది.కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కోశాధికారి అమడపురం నరసింహ గౌడ్, హర్ ఘర్ తిరంగా షాద్‌నగర్ ఇంచార్జ్ వంశీకృష్ణ, మండల అధ్యక్షురాలు రోళ్ల రాధిక, మండల ఇంచార్జ్ మచ్చ సుధాకర్ రావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. జాతీయ జెండా దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, శక్తి కేంద్రాల ఇంచార్జ్‌లు, బూత్ అధ్యక్షులు, యువమోర్చా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేశారు.

# విద్యార్థులు సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలి




**ఖమ్మం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ప్రస్తుత సాంకేతిక యుగంలో పెరుగుతున్న సైబర్ మోసాలపట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం నగర సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రవికుమార్ విద్యార్థులకు సూచించారు.గురువారం ఎస్ ఆర్ బి జిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో , వైస్ ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి అధ్యక్షతన సురక్షాతిరంగా-ఫ్రాడ్ కాపుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా "స్టూడెంట్ ప్రోగ్రాం ఫర్ అవేర్నెస్ అండ్ రెస్పాన్సిబుల్ సైబర్ స్పేస్ (స్పార్క్) క్లబ్ - ఎన్.ఎస్.ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సైబర్ మోసాల్లో ఆర్థిక,ఆర్థికేతర మోసాలు, ఫోటోలు మార్ఫింగ్ చేయడం, లోన్ల ద్వారాచేసే మోసాల పట్ల అవగాహన, అప్రమత్తతో ఉండాలని పేర్కొన్నారు.సైబర్ నేర రహిత తెలంగాణ కోసం యువత కీలక భాగస్వాములుగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు.ఎస్.ఐ.ఎం.విజయకుమార్ మాట్లాడుతూ బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలని తెలిపారు.మారుతున్న సాంకేతికతను మోసగాళ్ళు దుర్వినియోగం చేస్తున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులచేత ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సైన్స్ విభాగ వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్.చ్ శ్రీనివాస్,ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.ఎం.పిచ్చయ్య, డా.ధర్మయ్య,డా.ఎం.వి.రమణ,డా.వేణుమాధవ్ వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు క్రైం విభాగ సిబ్బంది ప్రసాద్, నాగేశ్వరరావు, విజయ , నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం సందర్భంగా మహాస్వామివారికి ఘన సన్మానం



**సంగారెడ్డి, ఆగస్టు 13, నేటి శుభోదయ** శ్రావణ మాసం సందర్భంగా సదాశివపేటలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీ కాశీ సింహ నాదేశ్వర శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహాస్వామి వారిని వీరశైవ లింగాయత్ సమాజం ఎడ్ల బజార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సమాజం ఎడ్ల బజార్ అధ్యక్షులు గాంధీగా రాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు అనిమిశెట్టి జయప్రకాష్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్, అడ్వకేట్ తదితరులు మహాస్వామివారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం అధ్యక్షులు గంధిగరాజు మాట్లాడుతూ, మహాస్వామివారి ఆశీస్సులు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని, వారి ఆధ్యాత్మిక సేవలు సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమాజ సభ్యులు బసవరాజు, సిందోల్ రవి, బిక్కునూరు సురేష్, కాళిగా వైద్యనాథ్, కాశీట్టి రమేష్, దేశెట్టి శేఖర్, మోకెల శేఖర్, షాబాద్ వీరన్న, విశ్వనాథ్, మహేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ బిక్ష కాదు, విద్యార్థుల హక్కు - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్



**ఖమ్మం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్త కలెక్టరేట్ల ముట్టడి సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ను వేలాది మంది విద్యార్థులతో ముట్టడించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పదివేల కోట్లకు పైగా స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్ బకాయిలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం కమిషన్లు వచ్చే వాటికి బడ్జెట్లు కేటాయిస్తున్నారు కానీ విద్యారంగం పైన సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని కనీసం విద్యారంగానికి మంత్రి కూడా లేనటువంటి దుస్థితి తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని, విద్యారంగానికి సంబంధించిన సమస్యలు ఏమైనా చెప్పుకోవాలన్న విద్యార్థి నాయకులను విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి కలిసేటువంటి పరిస్థితి కూడా లేదని వేల కోట్లు బకాయిలు పేరుకుపోవడం వలన ఇవాళ విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తక్షణమే వాటిని విడుదల చేయాలని, అదేవిధంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠాలు చెప్పే దానికి అన్ని సబ్జెక్టులకు లెక్చరర్స్ లేనటువంటి దుస్థితి కొనసాగుతుందని తక్షణమే ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తామని మాటలతో కోటలు కట్టారు గాని ఎక్కడ ఆచరణలో అమలు చేస్తున్నటువంటి పరిస్థితి లేదని తక్షణమే మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని అన్నారు. అంతే కాకుండా ఖమ్మం నగర కేంద్రంలో ఉన్నటువంటి బీపీఈడి కళాశాల విద్యార్థినులకు హాస్టల్ వసతి లేకపోవడం వలన ఉదయం ఐదు గంటలకు గ్రౌండ్ చేయాల్సినటువంటి విద్యార్థినిలు మూడు కిలోమీటర్ల మేర నడిచి రావాల్సి వస్తుందని కళాశాలకు అనుబంధంగా బాలికల హాస్టలు ను ఏర్పాటు చేయాలని. సంక్షేమ హాస్టల్ గా చెప్పుకునే హాస్టల్ల లో సంక్షేమమే కరువైందని మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధులను కేటాయించాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు తక్షణమే స్పందించి విద్యారంగ సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేయకపోతే జిల్లాలో మంత్రులను సైతం అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు రాష్ట్ర కమిటీ సభ్యురాలు సాత్విక జిల్లా ఉపాధ్యక్షులు దొంతబోయిన వెంకటేష్, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు రెడ్డి పోగుల త్రినాథ్ జిల్లా కమిటీ సభ్యులు భాను శ్రీకర్ ఎస్ఆర్ఎన్ బిజిఎన్ఆర్ కళాశాల కార్యదర్శి శ్యామ్ నాయకులు లోకేష్, భరత్, గోపీచంద్, సత్యారాం, సంజు, రాగిణి, పూజిత, త్రివేణి, సింధు, భువన కీర్తి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# ఐబీ భూముల సమస్య పరిష్కారానికి సర్వే ప్రారంభం

## - డిండి గ్రామంలో ఐబీ భూముల పరిశీలన

**దిండి (గుండ్లపల్లి), ఆగస్టు 13, నేటి శుభోదయ :** డిండి గ్రామంలోని ఐబీ భూముల సమస్య పరిష్కారానికి అధికారులు గురువారం భూముల సర్వే, పరిశీలనను ప్రారంభించారు. డిండి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచన మేరకు ఐబీ భూముల సమస్యపై సర్వే చేపట్టాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.ఈ మేరకు గురువారం ఐబీ ఏఈ పరమేష్ ఆధ్వర్యంలో డబ్ల్యూఎస్ఎల్ఎంలు పత్యా మహమ్మద్, వెంకటయ్య, లస్కర్ గిరమోని శీను, రెవెన్యూ సిబ్బంది కలిసి ఐబీ భూములను పరిశీలించి సర్వే నిర్వహించారు. సర్వే సందర్భంగా డిండి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బాధిత రైతులు పాల్గొన్నారు.భూములకు సంబంధించిన పట్టాలు, పత్రాలు, ఇతర ఆధారాలను పరిశీలిస్తూ అధికారులు సర్వే ప్రక్రియను చేపట్టారు. ఐబీ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో



అధికారులు చేపట్టిన సర్వేపై రైతులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం దిశగా సర్వే కీలకంగా మారుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలి..

- **తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలు, కూరగాయలకు ప్రాధాన్యం**
- **అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు**
- **నెల రోజుల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యంలో పురోగతి కనిపించాలి**
- **కలెక్టర్ అంకిత్...**





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. గురువారం సింగభూపాలెం, వేపలగడ్డ గ్రామాల్లో ఆయన పర్యటించి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు.సింగభూపాలెం చెరువును పరిశీలించిన కలెక్టర్ ప్రస్తుతం 14.5 అడుగుల నీరు ఉన్నట్లు తెలుసుకున్నారు. ఈ చెరువు కింద 2,200 ఎకరాల ఆయకట్టు ఉందని అధికారులు తెలిపారు. వరికి బదులుగా పెసర, కూరగాయల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో 600 ఎకరాల్లో కూరగాయలు, 300 ఎకరాల్లో పెసర సాగవుతున్నట్లు అధికారులు వివరించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్ రెండో విడత ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధి చేకూరేలా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. గ్రామంలో 220 దరఖాస్తులు రాగా 92 దరఖాస్తుల సర్వే పూర్తయిందని అధికారులు తెలిపారు.మిషన్ భగీరథ కింద రూ.49 లక్షలతో నిర్మిస్తున్న సంప్ పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జెడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థుల తెలుగు, ఇంగ్లిష్ పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ నెల రోజుల్లో తెలుగు, ఇంగ్లిష్, గణితంలో స్పష్టమైన పురోగతి కనిపించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.వేపలగడ్డలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ క్రీడా పోటీలను పరిశీలించారు. వంటగదిలో ఆహార నాణ్యతను తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని ఆదేశించారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# ఖమ్మం జిల్లాలో అనుమతి లేని ప్రైవేట్ కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలి : యుఎస్ఎఫ్ఐ

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి వినతి



**ఖమ్మం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, సరైన అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేటు ఇంటర్మీడియట్ కళాశాలలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యు ఎస్ ఎఫ్ ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డిఐఈఓ) ని కలిసి సంగం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి బోట్ల సాగర్ మాట్లాడుతూ అనుమతులు లేని కళాశాలలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇంటర్మీడియట్ బోర్డు అనుమతి లేకుండా, ఎలాంటి గుర్తింపు లేకుండా ప్రైవేట్ యాజమాన్యాలు అక్రమంగా కళాశాలలు నిర్వహిస్తున్నాయని ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకున్నా కార్పొరేట్, ప్రైవేట్ యాజమాన్యాలు అడ్మిషన్ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తూ నిలువునా దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు. అనేక కళాశాలల్లో సరైన తరగతి గదులు, ప్రయోగశాలలు (ల్యాబ్స్), విశాలమైన ఆటస్థలాలు, ఫైర్ సేఫ్టీ (అగ్నిమాపక భద్రత) ప్రమాణాలు లేవని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో గుర్తింపు లేని కళాశాలల్లో చేరి విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును, విలువైన విద్యా సంవత్సరాన్ని నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యాశాఖ అధికారులు తక్షణమే ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి. ఇంటర్మీడియట్ బోర్డు గుర్తింపు లేకుండా నడుస్తున్న అక్రమ కళాశాలలను వెంటనే మూసివేసి (సీజ్ చేసి), యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అనుమతి ఉన్న కళాశాలల జాబితా తల్లిదండ్రులు, విద్యార్థులు మోసపోకుండా జిల్లాలో అనుమతి ఉన్న ఇంటర్మీడియట్ కళాశాలల వివరాలను అధికారికంగా ప్రకటించాలి.అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఫ్రోజ్,నికిల్,సందీప్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కుల సాధనకు (బిపిఎస్) రిలే నిరాహార దీక్షలు

**రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్, రంగారెడ్డి ఇంచార్జ్ బైరపాక బీముడు**



**తలకొండపల్లి, ఆగస్టు 13, నేటి శుభోదయ :** బహుజన ప్రజా శక్తి ఆధ్వర్యంలో ఆందోళన హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గర విద్యా హక్కుల చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన ప్రజా శక్తి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ నెల 16 నుంచి ఆగస్టు 31 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలు, అణగారిన వర్గాల విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.బీ పి ఎస్ రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ బైరపాక బీముడు మాట్లాడుతు..విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని,విద్యకు తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండల కేంద్రంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని, IIT–JEE, NEET, EAMCET, UPSC వంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందించాలని కోరారు.అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల్లో పేద,అణగారిన వర్గాల విద్యార్థులకు నిర్దేశిత శాతం సీట్లు కల్పించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, మహిళలు, విద్యార్థులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యా హక్కుల సాధన కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాణి పుష్పమణి,ఇంతియాజ్ ఫాషాదీక్షితులు,గురువయ్య,రవి కుమార్ బాలకృష్ణ, సునిత, రాజు,రవి,రజక సంఘం రాష్ట్ర నాయకుడు, గోపి,నాగర్‌కర్నూల్ (జిల్లా). ఇన్–చార్జ్ లుఇటికాల,రాణి,గోపిసాలయ్య,మణెమ్మ రాకేష్ అమన్గల్ సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణం లో మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి - జగ్గారెడ్డి, నిర్మల



**సంగారెడ్డి, ఆగస్టు 123, నేటి శుభోదయ :** ఈనెల 15 న సంగారెడ్డి పట్టణానికి సీఎం రేవంత్ రెడ్డి రానున్న విషయం తెలిసిందే. సంగారెడ్డి పట్టణం లోని ఐబీ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ గార్ల విగ్రహాలను ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. గురువారం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డిలు విగ్రహాలు నెలకొల్పిన స్థలాన్ని అధికారులు,నాయకులతో కలిసి పరిశీలించారు. సీఎం చేతులమీదుగా విగ్రహ ఆవిష్కరణ జరుగుతున్న నేపథ్యం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ఏర్పాట్లను అధికారులకు సూచించారు. విగ్రహ ఆవిష్కరణ సమయం లో సీఎం తో పాటు ఎవరెవరు పాల్గొంటారో అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ జూలకంటి అంజనేయులు, సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, నాయకులు రఘు గౌడ్,జార్జ్, కూన సంతోష్,కిరణ్ గౌడ్, మహేష్, శ్రీకాంత్, ప్రవీణ్ , సందీప్ రెడ్డి, మొగులయ్య, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి ప్రజల సమస్యలు తీర్చడమే నా లక్ష్యం - సర్పంచ్!

- తలకొండపల్లిలో రోడ్డుపైకి చేరిన మురుగునీరు
- తక్షణమే స్పందించి డ్రైనేజీ క్లీన్ చేయించిన సర్పంచ్ శేఖర్ యాదవ్





**తలకొండపల్లి, ఆగస్టు 13, నేటి శుభోదయ :** మండల కేంద్రమైన తలకొండపల్లి గ్రామంలోని 3వ, 4వ వార్డుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూడికతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.డ్రైనేజీ పైపుల్లో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు, పాత గోనెసంచులు (గోనబొంతలు) చిక్కుకుపోవడంతో మురుగునీటి ప్రవాహం పూర్తిగా నిలిచి పోయింది. దీంతో మురుగునీరంతా రోడ్డుపైకి చేరి చెరువును తలపించింది. రోడ్డుపై నుంచే గలీజు నీరు ప్రవహించడంతో స్థానికులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఈ తీవ్రమైన సమస్యను స్థానికులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ తక్షణమే స్పందించారు.పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేసి, ప్రత్యేకంగా కంప్రెషర్ ట్రాక్టర్‌ను రంగంలోకి దించారు.కంప్రెషర్ యంత్రం సహాయంతో డ్రైనేజీలోని చెత్తాచెదారాన్ని, వాటర్ బాటిళ్లను పూర్తిగా తొలగించి క్లీన్ చేయించారు.మిగతా వార్డుల్లోనూ ముమ్మరంగా డ్రైనేజీ పనులు:కేవలం 3, 4 వార్డుల్లోనే కాకుండా, గ్రామంలోని 9వ, 10వ వార్డుల్లో కూడా ఉన్న డ్రైనేజీ సమస్యలను సర్పంచ్ పరిశీలించారు.అక్కడ కూడా కంప్రెషర్ ట్రాక్టర్‌తో మురుగు కాలువలను శుభ్రం చేయించి, నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. సమస్య తెలియగానే వేగంగా స్పందించి డ్రైనేజీలను శుభ్రం చేయించిన సర్పంచ్‌ను,పాలకవర్గాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్ ముదిరాజ్, పంచాయతీ కార్యదర్శి సత్యం, వార్డు సభ్యులు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అరుణావర్ణమైన ఖమ్మం పురవీధులు

- పలు డివిజన్లలో సిపిఐ పాదయాత్ర
- జడ్పి సెంటర్ నుండి మహాప్రదర్శన




**ఖమ్మం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ఖమ్మం పురవీధులు గురువారం ఎరుపెక్కాయి. మోడి విధానాలను నిరసిస్తూ, రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్పోరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో సిపిఐ పాదయాత్ర నిర్వహించింది. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు నేతృత్వంలోని బృందం రోటరీనగర్ సిపిఐ కార్యాలయం నుండి ప్రారంభమై రోటరీ నగర్, ఇందిరానగర్ ద్వారా జెడ్పి సెంటర్ కు చేరుకున్నది. జిల్లా కార్యదర్శి దండి సురేష్ నేతృత్వంలో నయాబజార్ కళాశాల నుండి ప్రారంభమై పాదయాత్ర కాల్వఒడ్డు, గాంధీ చౌక్, కమాన్ బజార్ పాత మున్సిపాలిటీ, శుక్రవారపు పేట మీదుగా జడ్పి సెంటర్ కు చేరుకున్నది. జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి నేతృత్వంలో అల్లీపురం క్రాస్రోడ్ నుండి ప్రారంభమైన ప్రదర్శన సంబానీనగర్, ముస్తాఫానగర్, బోనకల్ రోడ్డు మీదుగా జడ్పి సెంటర్ కు చేరుకొని, అక్కడి నుండి మహా ప్రదర్శన ప్రారంభమైంది. వందలామంది డప్పు కొలాట దళాలు ముందు నడవగా ఎర్రదండు వైరారోడ్ లో కదం తొక్కింది. పాతబస్టాండ్, మయూరి సెంటర్ మీదుగా భక్తరామదాసు కళాక్షేత్రం వరకు సాగింది. పాదయాత్రకు పలువురు సంఘీభావం తెలిపారు. మమత ఆసుపత్రి వద్ద డాక్టర్ బాగం కిషన్ రావు సిహెచ్ సత్యనారాయణరెడ్డి పాదయాత్ర బృందానికి పూలమాలలు వేసి సత్కరించారు. వైరా రోడ్లో డాక్టర్ గోర్కి ఆసుపత్రి సిబ్బంది ఏలూరి కృష్ణప్రసాద్ నేతృత్వంలో పాదయాత్ర బృందానికి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. జమ్మిబండ సమీపంలో గల పోటు ప్రసాద్ స్మారక స్థూపం వద్ద పార్టీ పతాకాన్ని జమ్ముల జితేందర్ రెడ్డి ఆవిష్కరించగా, షేక్ జానిమియా, కొండపర్తి గోవిందరావు, బిజి క్లెమెంట్, మల్లేష్, వరద నరసింహరావు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# రైతులకు ఉచిత శిక్షణ రైతు వేదికలో అవగాహన సదస్సు



**తలకొండపల్లి, ఆగస్టు 13, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని రైతు వేదికలో గురువారం (ఆగస్టు 13న) రైతులకు ఉచిత శిక్షణ, అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి రేణుక చక్రవర్తి తెలిపారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గతంలో నైపుణ్యాల గుర్తింపు (RPL) పొందిన రైతులకు ఈ శిక్షణా కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.ఈ సదస్సుకు వ్యవసాయ శాస్త్ర విజ్ఞాన కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు విజయ్ కుమార్, శ్రీధర్, హాజరై, రైతులకు వ్యవసాయంపై శాస్త్రీయ అవగాహనతో పాటు క్షేత్రస్థాయి సూచనలు అందిచారు..ముఖ్యంగా వరి పంటలో ప్రభుత్వం సిఫారసు చేసిన రకాలను ప్రోత్సహించడం, హైబ్రిడ్ పత్తి సాగు వల్ల కలిగే ప్రతికూల ప్రభావాల గురించి అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే సహజ వ్యవసాయం,నానో ఎరువుల వినియోగం,నూనెగింజల పంటలు, తక్కువ నీటితో సాగు చేయగల పోషక చిరుధాన్యాల సాగు పద్ధతులపై వివరిస్తారని తెలిపారు.రైతులకు మార్కెట్ ఆధారిత విస్తరణ సేవలు, సమగ్ర వ్యవసాయ విధానం,వాతావరణ మార్పులకు అనుకూలమైన సాగు పద్ధతులు, భూసార పరీక్ష కార్డుల సిఫారసుల ప్రకారం రసాయనిక ఎరువులను సమతుల్యంగా వాడటం, ఇంటి తోటల పెంపకం మరియు ప్రధాన పంటల్లో సమగ్ర చీడపీడల నివారణ చర్యలపై శాస్త్రవేత్తలు శిక్షణ ఇస్తారని ఏఓ రేణుక చక్రవర్తిని తెలిపారు. వర్షాధార ప్రాంతాల్లో సమగ్ర వ్యవసాయ విధానంతో పాటు స్థానిక అవసరాలకు అనుగుణంగా ఇతర అనుబంధ వ్యవసాయ కార్యకలాపాల గురించి కూడా అవగాహన కల్పిచామని ఈ కార్యక్రమంలో పాల్గొని అవసరమైన శిక్షణ,మూల్యాంకనం పూర్తి చేసిన రైతులకు ఆర్పీఎల్ (RPL) ధృవీకరణ పత్రం అందజేస్తామని స్పష్టం చేశారు. కావున మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వి, అనూష, మాజీ ఎం పి పి సి ఎల్ శ్రీనివాస్ యాదవ్, ఏ ఎం సి డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి, యువ నాయకుడు వానరాసి వెంకటేష్, రైతులు అంజయ్య గౌడ్, మోహన్లాల్, బొడ్డుపల్లి వెంకటయ్య, రాజేందర్ రెడ్డి, అంజిరెడ్డి, శ్రీను, రామ్ రెడ్డి, యాదగిరి, దర్శన్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణి మృతి..

### - వైద్యుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం



**సంగారెడ్డి, ఆగస్టు 13, నేటి శుభోదయ :** సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణి అనిత మృతి ఘటనపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చౌటకూర్ మండలం బద్రిగూడెం గ్రామానికి చెందిన 33 ఏళ్ల అనిత ప్రసవం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. పెళ్లైన 12 ఏళ్ల తర్వాత గర్భం దాల్చిన అనితను కుటుంబ సభ్యులు ఎంతో ఆశతో ఆసుపత్రికి తీసుకువచ్చారని, అయితే చివరకు ఆమె మృతిచెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్యే అన్నారు.అనిత ఆసుపత్రికి వచ్చిన సమయంలో పెద్దగా ఆరోగ్య సమస్యలు లేవని కుటుంబ సభ్యులు చెబుతున్నారని, ప్రసవ సమయంలో వైద్యులు సరైన సమయంలో స్పందించి అవసరమైన అత్యవసర వైద్యం అందించి ఉంటే పరిస్థితి ఇంత దారుణంగా మారేది కాదని ఎమ్మెల్యే ఆరోపించారు. ఒక గర్భిణి ప్రాణం కాపాడాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం అందక ప్రాణం పోవడం అత్యంత బాధాకరమైన విషయం అని అన్నారు.

**వైద్యుల నిర్లక్ష్యానికి పేదల ప్రాణాలే బలికావాలా?**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రులపై పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఘాటుగా విమర్శించారు. ఆసుపత్రుల్లో మందుల కొరత, వైద్యుల నిర్లక్ష్యం, సిబ్బంది అందుబాటులో లేకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో స్పందించకపోవడం వంటి సమస్యలు ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేది పేద ప్రజలే. ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లే ఆర్థిక స్తోమత లేని కుటుంబాలే ప్రభుత్వ వైద్యంపై ఆధారపడతాయి. అలాంటి పేదల ప్రాణాల విషయంలో కూడా నిర్లక్ష్యం చేస్తే ఇక వారు ఎవరిని ఆశ్రయించాలి? అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.

**“మళ్లీ సర్కారు దవాఖానకు రాము” అనే పరిస్థితి ఎందుకు వచ్చింది?**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్న పరిణామాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని ఎమ్మెల్యే అన్నారు. “ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే ఉచిత వైద్యం దొరుకుతుందనే నమ్మకం ఉండేది.. ఇప్పుడు ప్రాణాలతో తిరిగి వస్తామా లేదా అనే భయం ఏర్పడుతోంది” అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మందులు అందుబాటులో లేకపోవడం, వైద్యుల నిర్లక్ష్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల వైపు చూడటానికే భయపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు.

**నకిలీ వైద్యుల ఆరోపణలపై తనిఖీలు ఏవి?**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అర్హతలు లేని వ్యక్తులు వైద్యం అందిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు కనీస తనిఖీలు నిర్వహించడం లేదని ఎమ్మెల్యే ఆరోపించారు. వైద్యం విషయంలో చిన్న నిర్లక్ష్యం కూడా ఒక మనిషి ప్రాణాన్ని బలితీసుకునే ప్రమాదం ఉంది. అలాంటి సున్నితమైన వ్యవస్థను అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఎలా నిర్వహిస్తారు? అని ప్రశ్నించారు.

**అనిత మృతిపై సమగ్ర విచారణ జరపాలి**

అనిత మృతి ఘటనపై ప్రభుత్వం వెంటనే సమగ్ర, నిష్పక్షపాత విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్ చేశారు. వైద్యుల నిర్లక్ష్యం నిజమని విచారణలో తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు, ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు, వైద్యులు, మందులు, సిబ్బంది అందుబాటుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. “ప్రభుత్వ ఆసుపత్రి అంటే పేదలకు చివరి ఆశ. ఆ చివరి ఆశనే ప్రభుత్వం దూరం చేస్తే పేదల పరిస్థితి ఏమిటి? ఆసుపత్రుల్లో నిర్లక్ష్యానికి ఇకనైనా అడ్డుకట్ట వేయాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వ్యవస్థను సహించేది లేదు” అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.

## ఖమ్మం నగరంలోని ప్రతి రోడ్డును పరిశుభ్రంగా ఉంచేలా పటిష్టమైన పర్యవేక్షణ






**ఖమ్మం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు రూపొందించిన “KMC-Cleanup” యాప్ పనితీరును మున్సిపల్ కమిషనర్ గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో పరిశీలించారు. యాప్‌ను నిర్వహిస్తున్న అధికారులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి యాప్‌లోని వివిధ అంశాలను పరిశీలించి, ఇది ఏ విధంగా పనిచేస్తుందనే వివరాలను తెలుసుకున్నారు.నగరంలోని ఇంటర్నల్ రోడ్లు, ప్రధాన రహదారులు, హైవే రోడ్లు తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా, సక్రమంగా జరుగుతున్నాయా లేదా అనే విషయాలను డివిజన్ వారీగా ఈ యాప్ ద్వారా పర్యవేక్షించేందుకు అవకాశం ఉంటుంది. ప్రతి జవాన్ ఏ ప్రాంతంలో పనిచేశారు, ఏ రోజు ఎక్కడ పారిశుధ్య పనులు నిర్వహించారు, ఎంత మేరకు రోడ్డు శుభ్రం చేశారు అనే వివరాలు యాప్‌లో నమోదు అవుతాయి. జవాన్ పారిశుధ్య పనులు పూర్తిచేసిన అనంతరం సంబంధిత ప్రదేశానికి సంబంధించిన ఫొటోను యాప్‌లో అప్‌లోడ్ చేయగానే, ఏఐ ఆధారిత సాంకేతికత ద్వారా ఫొటోను విశ్లేషించి శుభ్రత పరిస్థితిని అంచనా వేసే విధంగా యాప్‌ను రూపొందించారు. తద్వారా శుభ్రం చేయడానికి ముందు, శుభ్రం చేసిన తర్వాత ప్రదేశంలో వచ్చిన మార్పులను కూడా కమిషనర్ పరిశీలించే అవకాశం ఉంటుంది.ప్రతి డివిజన్‌లోని ప్రతి రోడ్డు ఎక్కడ ఉంది, ఎంత దూరం శుభ్రం చేశారు, ఏ ప్రాంతంలో పారిశుధ్య పనులు పూర్తయ్యాయి, ఇంకా ఎక్కడ పనులు పెండింగ్‌లో ఉన్నాయి వంటి సమగ్ర సమాచారాన్ని కమిషనర్ కార్యాలయం నుంచే తెలుసుకునే విధంగా ఈ యాప్ ఉపయోగపడుతుంది.అదే విధంగా ప్రజల నుంచి వచ్చే పారిశుధ్య సంబంధిత ఫిర్యాదులను కూడా యాప్ ద్వారా పర్యవేక్షించేందుకు అవకాశం ఉంటుంది. ఫిర్యాదు ఎప్పుడు వచ్చింది, ఎప్పుడు పరిష్కరించారు, ఎంత మేరకు పని చేపట్టారు, ఫిర్యాదు పరిష్కరించబడిందా లేదా అనే పూర్తి సమాచారాన్ని ట్రాక్ చేయడం ద్వారా ప్రతి పారిశుధ్య ఫిర్యాదును సకాలంలో పరిష్కరించేలా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయవచ్చు.ఈ యాప్ పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావడం ద్వారా ఖమ్మం నగరంలో పారిశుధ్య నిర్వహణలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెరగడంతో పాటు, ప్రతి ప్రాంతంలో శుభ్రత పనులపై నిరంతర పర్యవేక్షణకు అవకాశం కలుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో Sahruday Rao Perkari, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను తిప్పికొట్టిన బీఆర్ఎస్ నేతలు



**సంగారెడ్డి, ఆగస్టు 13, నేటి శుభోదయ :** కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డారు.ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంగారెడ్డి అభివృద్ధికి కృషి చేయాల్సిన కాంగ్రెస్ నేతలు సత్యదూరమైన ఆరోపణలు, విమర్శలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. విమర్శలు చేయడం మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని, కాంగ్రెస్ నేతలు తమ భాషను మార్చుకోవాలని హెచ్చరించారు. రాజకీయాల్లో సంస్కారంతో మాట్లాడాలని, వ్యక్తిగత విమర్శలకు దిగితే బీఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని స్పష్టం చేశారు. ఎవరో చెప్పిన మాటలను పట్టుకుని మాట్లాడకుండా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. విక్రాంత్ ....!వార్డులో డిపాజిట్ కూడా సాధించలేని వారు పెద్ద పెద్ద మాటలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. ముందుగా ప్రజల మద్దతు ఏంటో నిరూపించుకుని ఆ తర్వాత మాట్లాడాలని సవాల్ విసిరారు. ఎవరి స్థాయి, ఎవరి రాజకీయ బలం ఏంటో ప్రజలకు తెలుసని అన్నారు.సంగారెడ్డి అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ చేసిన పనులను ప్రజలు మరిచిపోలేదని, ఆరోపణలు, విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు ఇకనైనా వ్యక్తిగత విమర్శలు పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు.ఈ సందర్భంగా “సత్యదూరపు మాటలు మానుకుని ప్రజల కోసం పనిచేయండి.. వ్యక్తిగత విమర్శలు చేస్తే మాత్రం తగిన రీతిలో సమాధానం ఇస్తాం” అని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.మీడియా సమావేశంలో లక్ష్మి , గౌతమ్, చందు, అజీమ్, చింటూ ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యం వల్లనే (సిఎంఆర్) ధాన్యం పక్కదోవ పట్టింది

**ఖమ్మం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాలో సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యం వల్లనే సి ఎం ఆర్ ప్రభుత్వ ధాన్యం పక్కదోవ పట్టిందని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ( ఐయుఎంఎల్) పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా విమర్శించారు. ఖమ్మం పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025-2026 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న రైస్ మిల్లులకు అప్పగించిన ప్రభుత్వ ధాన్యం రికార్డులను అదేవిధంగా భౌతిక విలువలను పరిశీలించగా కొన్ని వందల కోట్ల రూపాయల ధాన్యం తక్కువగా ఉన్నట్టు తేలిందని, మాయమైన ఈ ధాన్యం విలువ సుమారు కొన్ని వందల కోట్ల రూపాయలు ఉందని ఆయన అన్నారు. రైస్ మిల్లులు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొని ప్రభుత్వాన్ని మోసం చేసి ప్రజాధనాన్ని తమ ఖాతాలో రైస్ మిల్లు యాజమాన్యాలు వేసుకున్నాయని, కోట్ల రూపాయలు తిన్న రైస్ మిల్లర్ల యాజమాన్యాలు పెద్ద పెద్ద (ఆడి, బెంజ్) కార్లలో నల్ల కళ్లద్దాలు ధరించి, తిరుగుతున్న ఖమ్మం జిల్లా సివిల్ సప్లై అధికారులకు కనపడటం లేదా అని ఆయన ప్రశ్నించారు. సామాన్యుడు కేవలం వెయ్యి రూపాయలు దొంగతనం చేస్తే ముఖానికి నల్ల కవర్ పెట్టి జైలుకు పంపుతున్న టువంటి చట్టాలు కోట్ల రూపాయల కుంభకోణం చేసిన వారిపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనకడుగు వేస్తుందో వివరించాలని ఆయన అన్నారు. వారిపై సివిల్ సప్లై అధికారులు మరియు ప్రభుత్వం ఎందుకు అంత మెతక వైఖరి అవలంబిస్తుందని, ఆయన విమర్శించారు. కొందరు రైస్ మిల్లర్లు ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టి దర్జాగా అధికారులు ముందే తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. డిఫాల్ట్ మిల్లర్ల నుంచి కోట్లలో రికవరీ చేయాల్సిన అవసరం ఉన్నా కూడా, చర్యలు తీసుకోవడంలో ఖమ్మం జిల్లా సివిల్ సప్లై అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. రైస్ మిల్లర్లకు ఉన్నటువంటి బకాయిలు ఎలా ఎగ్గొట్టాలో సలహాలు సూచనలు ఖమ్మం జిల్లా సివిల్ సప్లై అధికారులే సదరు డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు అందజేస్తున్నారని ఆయన అన్నారు. డిఫాల్ట్ రైస్ మిల్లర్ల యాజమాన్యం నుండి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకొని చట్టంలోని లోసుగులను ప్రభుత్వ బకాయిలను ఎలా ఎగ్గొట్టాలో అధికారులే సూచిస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకొని సదరు ఖమ్మం జిల్లా సివిల్ సప్లై అధికారులపై కూడా విచారణ నిర్వహించాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




ఖమ్మం జిల్లాలో ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొని "సీఎంఆర్" రైస్ ధాన్యాన్ని పక్కదోవ పట్టించి, కోట్ల రూపాయల కుంభకోణం చేసినటువంటి "బడా రైస్" మిల్లర్ల ఆస్తులను గుర్తించి ప్రభుత్వ బకాయిలను పూర్తి స్థాయిలో రికవరీ చేయాలని,ఖమ్మం జిల్లాలో రైస్ మిల్లర్లకు ప్రజాప్రతినిధుల అండ కూడా ఉందని, సాక్షాత్తు రైస్ మిల్లర్ల యాజమాన్యాలే చెబుతున్నాయని, అదేవిధంగా అధికారులకు కూడా తాము ముడుపులు చెల్లించబట్టే దర్జాగా తిరుగుతున్నామని, బహిరంగంగానే చెబుతున్నా,కూడా చర్యలు శూన్యంగా కనపడుతున్నాయని,దీనిపై సమగ్ర విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ( ఐయుఎంఎల్) పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నామని జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా పేర్కొన్నారు.

## టీసీఎస్‌లో రూ.10 లక్షల వార్షిక వేతనంతో ప్రియదర్శిని మహిళ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ కు చెందిన విద్యార్థినికి ఉద్యోగం అవకాశం

**ఖమ్మం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల అటానమస్ కళాశాల విద్యార్థిని లోకం సాయి నితీష ప్రతిష్ఠాత్మక ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ , హైదరాబాద్లో ఐటి అనలిస్ట్ గ్రేడ్ 2 గా ఎంపికై, సంవత్సరానికి రూ.10 లక్షల వేతన ప్యాకేజీ సాధించారు.విద్యార్థిని సాయి నితీష సాధించిన ఈ ప్రతిష్ఠాత్మక విజయంపై కళాశాల ఛైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన కృషి, పట్టుదల, నిరంతర అభ్యాసం ఉంటే విద్యార్థులు ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించగలరని పేర్కొంటూ సాయి నితీషను అభినందించారు.ప్రిన్సిపాల్ డా. బత్తుల గోపాల్ మాట్లాడుతూ విద్యార్థిని సాయి నితీష సాధించిన విజయం కళాశాల విద్యా ప్రమాణాలకు, విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన శిక్షణకు నిదర్శనమని అన్నారు. అకడమిక్స్‌తో పాటు సాంకేతిక నైపుణ్యాలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణ, ప్లేస్‌మెంట్ ప్రిపరేషన్‌పై కళాశాల ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ఈ విజయంతో ఇతర విద్యార్థులు కూడా స్ఫూర్తి పొంది తమ కెరీర్ లక్ష్యాల వైపు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకట రమణ మాట్లాడుతూ ప్రస్తుత



పోటీ ప్రపంచంలో కంపెనీలు కోరుకునే నైపుణ్యాలను విద్యార్థులు ముందుగానే అభివృద్ధి చేసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విశ్లేషణాత్మక ఆలోచన, కమ్యూనికేషన్, టీమ్ వర్క్, ప్రాబ్లమ్ సాల్వింగ్ వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు అగ్రశ్రేణి సంస్థల్లో మంచి అవకాశాలను పొందగలరని అన్నారు.ఈ సందర్భంగా వివిధ విభాగాల అధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తివారీ మన్మోహన్, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది సాయి నితీషను అభినందించి, ఆమె భవిష్యత్ కెరీర్ మరింత విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

## తల్లోజు ఆచారి పిలుపుతో మానవత్వం చాటుకున్న బీజేపీ నేతలు

### - బాధిత కుటుంబానికి నిత్యావసరాల పంపిణీ



**తలకొండపల్లి, ఆగస్టు 13, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కటుమల్ల పాండు ఇటీవల అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ సీనియర్ నాయకులు తల్లోజు ఆచారి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని,వారికి అండగా నిలవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ పిలుపు మేరకు బీజేపీ జిల్లా కార్యదర్శి శానమోని పాండు ప్రసాద్ స్పందించి,గురువారం కటుమల్ల పాండు నివాసానికి వెళ్లారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.అనంతరం పాండు దశదిన కర్మ (దినవారాల) కార్యక్రమాల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబానికి చేయూతగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యులు పోతుగంటి మహేష్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీను, బూత్ అధ్యక్షులు శ్రీను, స్థానిక నేతలు కాటుమల యాదయ్య,గోపాల్,రాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయంతో పాటు వెదురు సాగును చేపట్టి అదనపు ఆదాయాన్ని పొందాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**మంథని / మహాదేవపూర్, ఆగస్టు 13, నేటి శుభోదయ :** రైతులు సంప్రదాయ వ్యవసాయంతో పాటు వెదురు సాగును చేపట్టి అదనపు ఆదాయాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.గురువారం మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెంచుతున్న వెదురు మొక్కల నర్సరీని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నర్సరీలో మొక్కల పెంపకం, నిర్వహణ, పంపిణీకి సిద్ధంగా ఉన్న మొక్కల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెదురు సాగు తక్కువ నిర్వహణ ఖర్చుతో దీర్ఘకాలికంగా లాభాలను అందించే ఆదాయ వనరుగా నిలుస్తుందని తెలిపారు. రైతులు వెదురు సాగును ప్రత్యామ్నాయ ఆదాయ మార్గంగా చేపట్టి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లాలోని ఆరు మండలా ల్లో వెదురు మొక్కల పెంపకం కొనసాగుతోందని, సుమారు 70 వేల వెదురు మొక్కలు రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే 1,200 మంది రైతులను వెదురు సాగు కోసం గుర్తించినట్లు, 15 కుంటల భూమికి ఒక్కో రైతుకు 60 వెదురు మొక్కలను ఉచితంగా అందజేయనున్నట్లు వెల్లడించారు.వెదురు సాగు చేపట్టిన రైతులకు విబిజి రాంజీ పథకం ద్వారా నిర్వహణ ఖర్చులను



కూడా ప్రభుత్వం చెల్లించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ప్రభుత్వం వెదురు సాగును ప్రత్యేకంగా ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు.అనంతరం నర్సరీని సమర్థవంతంగా నిర్వహిస్తున్న గ్రామ సంఘం అధ్యక్షురాలిని జిల్లా కలెక్టర్ అభినందించారు. నర్సరీ నిర్వహణలో మహిళా సంఘాల భాగస్వామ్యాన్ని ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి బాలకృష్ణ, కాటారం ఆర్డీఓ రవీందర్, ఇండస్ట్రీ ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ తాండ్ర సురేష్, స్థానిక సర్పంచ్, గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డికి పోస్టుకార్డుల ద్వారా విజ్ఞప్తి

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** మంచాల మండలంలోని కేజీబీవీ పాఠశాలలు, కళాశాలలు మరియు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ



టీ.ఎస్.యు. టి.ఎఫ్. ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో వారి డిమాండ్లను పొందుపరిచిన పోస్టుకార్డులను సేకరించి గౌరవ ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టీఎస్‌యుటీఎఫ్ కోశాధికారి డాక్టర్ జగన్నాథ్, మంచాల మండల అధ్యక్షులు అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి తుల్జారామ్, ఉపాధ్యక్షులు మండల యాదయ్య, భవిత సెంటర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.మంచాల కేజీబీవీ పాఠశాలను సందర్శించిన నాయకులు కేజీబీవీ ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది సమగ్ర శిక్ష ఉద్యోగుల నుంచి డిమాండ్లతో కూడిన పోస్టుకార్డులను సేకరించారు.ఈ పోస్టుకార్డులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు.అలాగే ఈ నెల 16వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న మహిళా సదస్సుకు మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ మంచాల స్పెషల్ ఆఫీసర్ శ్రీలతతో పాటు ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## హాఫీజ్ పేట్ డివిజన్ లో ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర

### - డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్







**హాఫీజ్ పేట్, ఆగస్టు 13, నేటి శుభోదయ :** హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోనిది ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా,శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పేట్ డివిజన్‌లో,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,హర్ ఘర్ తిరంగా కన్వీనర్,డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ,ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపుతో నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా అభియాన్ ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలిదేశ ఐక్యత కోసం,ధర్మం కోసం జాతీయ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలివికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ప్రతిఒక్కరు చేయాలి అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు అని అన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, టివిసి మెంబర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి,బీజేపీ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు కలివెముల మనోహర్ ,బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహ రావు , బీజేపీ నాయకులు రాజశేఖర్ , మాజీ కౌన్సిలర్ రమణయ్య, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రవి గౌడ్, శ్రీధర్ రావు , బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆళ్ల వరప్రసాద్, బీజేపీనాయకురాలు పార్వతీ , బీజేపీ నాయకులు పవన్ , సురేష్ కురుమ,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్ , మారెళ్ల వెంకటేశ్వర్లు ,డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో , రాజు యాదవ్, బీజేపీ నాయకులు మోహన్ ముదిరాజ్,శేఖర్ ముదిరాజ్,రామ్ రెడ్డి,రామచంద్ర యాదవ్,అశోక్ ముదిరాజ్ ,కృష్ణ కాంత్,నాగేష్ , వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు మరియు ప్రైవేట్ కళాశాల విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే ప్రభుత్వ బడులు బలోపేతం

### - మాజీ ఎంపీటీసీ జంగయ్య విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందజేత



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కప్పపాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేత కావాలంటే సమిష్టి కృషితోనే సాధ్యమవుతుందని కప్పపహాడ్ మాజీ ఎంపీటీసీ జంగయ్య అన్నారు. గురువారం కప్పపహాడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇబ్రహీంపట్నం కాంప్లెక్ హెడ్మాస్టర్ వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కత్తుల ఆనంద్ కుమార్ తో కలసి స్పోర్ట్స్ దుస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నాలుగు గోడల తరగతి గదిలో ఇమ్మిడి ఉందన్నారు. విద్యార్థులను తీర్చి దిద్దే బాధ్యత తలిదండ్రులు, ఉపాధ్యాయుల పై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఊరిలో గుడిని ఎంత పవిత్రతో కొలుస్తామో... బడిని కూడా అంతే పవిత్రతో కొలవాలన్నారు. పిల్లల పై ఒత్తిడి, ర్యాంకులు లేని విద్యా వ్యవస్థనే కాకుండా భవిష్యత్తులో జీవితానికి, సమాజానికి ఉపయోగ పడే విద్యాను ఉపాధ్యాయులు అందించాలన్నారు. విద్యార్థి బాగుపడితే కుటుంబం బాగుపడుతుంది కుటుంబం బాగుపడితే దేశమే బాగుపడుతుందన్నారు. దేశ స్థితిగతులను మార్చే శక్తి విద్యార్థులపై ఉందని, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఇవ్వడం రకు తమ అందరం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గీత, ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు లక్ష్మా రెడ్డి, బాల్ రాజు, ఆనంద్ కుమార్,అరిగే అలివేలు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి, విద్య కమిటీ చైర్మెన్ మంజుల, మాజీ సర్పంచ్ సామల హంసమ్మ, మాజీ ఉపసర్పంచ్ మున్నీరు, మాజీ కో ఆప్షన్ సభ్యులు సతీష్ గౌడ్, గ్రామస్థులు విఘ్నేష్, ప్రభు దాస్,బుట్టి నరేష్,కృష్ణ,నరసింహ, బిక్షపతి,అశోక్,వెంకటేష్ శంకరయ్య, శ్రీకాంత్,ఇంద్ర, వినోద్, వినయ్, టీచర్లు కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం , అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### : కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడపు మనోహర్

**ఖమ్మం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ప్రజా పాలన ఏర్పడిన నాటి నుంచి ప్రభుత్వం ప్రజల సంక్షేమం , అభివృద్ధి , ఆర్థిక స్థిరత్వానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని కాంగ్రెస్ జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్ మందడపు మనోహర్ అన్నారు. గురువారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏదైనా ప్రభుత్వ పథకాన్ని అమలు చేసే ముందు దానికి చట్టబద్ధత , నిబంధనలు, ఆర్థిక పరిమితులను స్పష్టంగా నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు . గతంలో కొన్ని ప్రభుత్వ పథకాలు సరైన చట్టపరమైన విధానాలు పాటించకపోవడం , కేవలం జీవోల ఆధారంగా అమలు చేయడం వల్ల న్యాయపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు . అందువల్ల ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే పథకాలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు . ప్రభుత్వానికి ఆర్థిక వృద్ధి , అభివృద్ధి రెండూ సమానంగా ముఖ్యమని తెలిపారు . గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటూనే , ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూరేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు . పేద ప్రజల సంక్షేమం , ఆడపిల్లల వివాహాలు , ఆరోగ్య సమస్యలు తదితర అంశాల్లో ప్రభుత్వం అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు . ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు న్యాయపరమైన కారణాలతో నిలిచిపోకుండా వాటికి అవసరమైన చట్టపరమైన విధానాలను ముందుగానే పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు



. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని పేర్కొన్నారు . ఏ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి అయినా అభివృద్ధి పనుల కోసం ముందుకు వస్తే సమానంగా సహకరిస్తూ , ఖమ్మం జిల్లాలో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు . రాజకీయాలను కేవలం ఎన్నికలకే పరిమితం చేయకుండా , ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించే శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే తమ లక్ష్యమన్నారు . అభివృద్ధి , సంక్షేమం , ఆర్థిక స్థిరత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు . ఈ సమావేశంలో మాజీ సుడా డైరెక్టర్ ముఖ్తార్ షేక్, 19వ డివిజన్ మాజీ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ , 39వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాదూరి ప్రసాద్ , ఖమ్మం డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

## షేక్ గుంటూరు మస్తాన్‌ను పరామర్శించిన మాజీ జడ్పీటీసీ బానోతు కొండ



**బోనకల్, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్న షేక్ గుంటూరు మస్తాన్‌ను మాజీ జడ్పీటీసీ బానోతు కొండ, బోనకల్ సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు స్థానికులు పరామర్శించారు. ఆయన నివాసానికి వెళ్లిన బానోతు కొండ మస్తాన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని సాధారణ జీవితం కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మస్తాన్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు.పరామర్శ కార్యక్రమంలో తేల్లూరి రమేష్. గుగులోతు శ్రీను. గుగులోతు రమేష్. రంగ జనార్దన్ రావు. మరీదు శేషు. జర్పుల శివకృష్ణ. శ్రీను. షేక్ మీరా సాహెబ్. చిట్టూరి శ్రీనివాసరావు. ఉప్పర శ్రీను. అంతటి శ్రీను, గంగుల పుల్లయ్య పలువురు స్థానికులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## "సత్యానందం" కుటుంబానికి భారీగా ఆర్థిక చేయూత

**బోనకల్, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన "విజన్ ఆంధ్ర" విలేఖరి సిపిఎం సభ్యుడు మందా సత్యానందం ఈనెల 3వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సత్యానందం కుటుంబం అత్యంత నిరుపేద కుటుంబం కావడంతోపాటు ముగ్గురు ఎనిమిది సంవత్సరాల లోపు వయసు కలిగిన చిన్నారులే కావటం విశేషం. సత్యానందం అంతిమ యాత్ర రోజు ముగ్గురు పిల్లలను చూసిన ప్రతి ఒక్కరూ కన్నీరు పర్వతం అయ్యారు. దీంతో గోవిందాపూర్ ఎల్ గ్రామానికి చెందిన టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, సిఐటియు మాజీ నాయకుడు వల్లం కొండ సురేష్, బోనకల్ మాజీ ఎంపీపీ కొమ్ము శ్రీనివాస్ రావు, బోనకల్, మధిర, చింతకాని మండలాల జర్నలిస్టులు తీవ్రంగా స్పందించారు. "సత్యానందం కుటుంబానికి చేయూత" అనే గ్రూపును కేవలం రెండు రోజుల క్రితం వల్లం కొండ రాంబాబు ఏర్పాటు చేశాడు. కేవలం మూడు రోజుల వ్యవధిలోనే గోవిందాపురం ఎల్ గ్రామ ప్రజలతోపాటు వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు స్పందించారు. ఎవరికి తోచిన విధంగా వారు ఆర్థిక సహకారం అందజేశారు. వల్లంకొండ రాంబాబు కృషితో సుమారు రూ. 3.40 లక్షలు దాతల నుంచి ఆర్థిక సహకారం అందించారు. బోనకల్ జర్నలిస్టు మిత్రుల నుంచి సుమారు రూ. 80 వేల వరకు వచ్చాయి. అదేవిధంగా మధిర చింతకాని మండలాల నుంచి కూడా జర్నలిస్టు మిత్రులు ఆర్థిక సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు కూడా ఆర్థిక సహకారం అందజేశారు. ఈ విధంగా దాతల నుంచి



సుమారు రూ. 4 లక్షల వరకు ఆర్థిక సహకారం అందింది. ప్రముఖ ఐలు రాష్ట్ర నాయకులు ఏడు నూతల శ్రీనివాసరావు కుటుంబం రూ. 30 వేల రూపాయలను అందజేశారు. దాతల నుంచి వచ్చిన నగదు మొత్తాన్ని ఫిక్స్డ్ డిపాజిట్ చేసి సత్యానందం కుటుంబానికి అందజేయనున్నారు. విరాళాల ద్వారా వచ్చిన నగదు మొత్తాన్ని సత్యానందం సతీమణి సుమంత్ కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, బండి పద్మ, కళ్యాణ వెంకటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, వల్లంకొండ రాంబాబు అందజేశారు.బోనకల్ మండలం మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ సత్యానందం కుటుంబానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించడానికి కృషి చేశారు. ఆర్థిక సహకారం అందించిన ప్రతి ఒక్కరికి సత్యానందం కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

## లారీ డ్రైవర్ అకాల మరణం

### -ఆర్థిక సాయం అందజేత



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** యాచారం మండల పరిధిలోని గురువారం నల్లవెల్లి గ్రామ డ్రైవర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీన యూనియన్ సభ్యులు అనారోగ్యంతో బూరెల పెంటయ్య గౌడ్ మరణించిన ఈరోజు దశదిన కర్మ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ యూనియన్ అధ్యక్షులు ఎస్ చందు నాయక్ మాట్లాడుతూ,బూరెల వెంకటయ్య గౌడ్ గత 13 సంవత్సరాలు డ్రైవర్ సమస్యల మీద పోరాటం చేస్తూ 5సంవత్సరాల నుండి అనారోగ్యంతోటి బాధపడుతూ ఈనెల 3వ తేదీన మరణించడం బాధాకరమని అన్నారు. ఆయన లేని లోటు డ్రైవర్స్ యూనియన్ కి తీరని లోటని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క డ్రైవర్స్ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఉడతల జంగయ్య,యూనియన్ ప్రధాన కార్యదర్శి గంగినమౌని సత్యనారాయణ, పొన్నగంటి కృష్ణ,కలకొండ రమేష్, బురుగు యాదగిరి,గునుగంటి వెంకటేష్ ,చెవుల హరికృష్ణ, బట్టు రాజు, బట్టు రాజశేఖర్ ,ఎండి జాంగిర్, ఒట్టిపల్లి వెంకటేష్,గుడ్ల రమేష్,దాసరి సతీష్, గారల దర్శన్,గారాల కుమార్,బి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

### - పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, ఆగస్టు 13, నేటి శుభోదయ :**
జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి, విక్రయదారులు, సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటూనే, వినియోగదారులకు సరఫరా మార్గాలను అడ్డుకోవడం సాధ్యమవుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.నేర సమీక్షా సమావేశం గురువారం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో నిర్వహించారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టి బాధితులను సాధారణ జీవితంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేయడం చాలా ముఖ్యమని అన్నారు. పాఠశాలలు, కాలేజీలలో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు.సమాజిక మాధ్యమాల అతిగా వాడకం వల్ల పిల్లలు సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారని, ఇన్‌స్టాగ్రామ్,వాట్సాప్, ఫేస్‌బుక్, గేమింగ్ యాప్‌ల ద్వారా నేరగాళ్లు మైనర్ పిల్లలతో స్నేహం చేస్తున్నారని, పిల్లలను ప్రేమ పేరుతో నమ్మించి, లోబరుచుకుని లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. వ్యక్తిగత ఫోటోలు సేకరించి వాటిని అడ్డుపెట్టుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. దీనివల్ల పోక్సో కేసు ఫిర్యాదులు సైతం పెరుగుతున్నాయని అన్నారు.పిల్లల భద్రత కోసం తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీసు యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని, వాహనదారులు వేగ పరిమితులు పాటించాలని, ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు



ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం తప్పనిసరిని స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. చోరీ సొత్తు రికవరీ కేసులలో దర్యాప్తు వేగవంతం చేయడానికి సాంకేతికతను, ప్రత్యేక బృందాలను ఉపయోగించాలని, అదేవిదంగా రాత్రి గస్తీని పెంచడం, సీసీ కెమెరాల నిఘా, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా దొంగతనాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీలు వసుందర యాదవ్, రమణమూర్తి, తిరుపతిరెడ్డి, సారంగపాణి,నరసింహరావు, మహేష్, సాంబరాజు, సత్యనారాయణ, సర్వర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు గొప్ప ఆయుధం






**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఆయుధం ఓటు హక్కు అని విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపల్ రాణి మేడం తెలిపారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును ఏ విధంగా వాడుకోవాలి, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్యాన్ని రక్షించే హక్కు ఒక ఓటు కే ఉంది అనే విషయాన్ని మేడం తెలిపారు.. విద్యార్థులలో ఓటు పై అవగాహన కల్పిస్తూ ఓటు అనే ఆయుధం ఎంత ముఖ్యమో తెలియజేశారు. ఓటు వల్లనే భారత రాజకీయాలను శాసించే అవకాశాలు కల్పించేది ఓటు,అందుకే ఓటు చాలా ప్రధానమైనది ఈ ఓటు ఆయుధాన్ని సమన్వయంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు ఈ సందర్భంగా తెలిపారు. విజ్ఞాన్ హై స్కూల్లో ఓటింగ్ తో ఏ విధంగా ప్రజా ప్రతినిధిని ఎన్నుకుంటాము అనే విషయాన్ని క్లుప్తంగా విద్యార్థులకు వివరించడం జరిగింది.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు భ్రమరాంబ, రాజశేఖర్, శేఖర్, ఫరీదా, అక్షరాణి, లింగస్వామి, కిషోర్,ఊహ,రజిత,జ్యోతి, మమత,అనూష,రజిత, జ్యోతి, సుమలత,లీలా, రోజా శ్రీలత పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620